ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ ఆదివారం | 14 సెప్టెంబర్ 2025 | ■ 14 పేజీలు



2

## నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

■ గోదావరి పుష్కరాల పనులు ప్రారంభించండి ■ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



4

# తిరగబడ్డ ఆదివాసీలు

■ అటవీ సిబ్బందిపై దాడి ■ 200మందికిపై అటవీ సిబ్బంది..
■ గుడిసెలు తొలగించడంపై ఆగ్రహం ■ కళ్లలో కారం కొట్టి అటాక్ ■ దాడిలో అటవీ సిబ్బందికి గాయాలు
■ కేసు నమోదు చేసిన పోలీసులు ■ గిరిజనులను అరెస్ట్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు
■ మంచిర్యాల జిల్లా దండేపల్లిలో హైటెన్షన్ ■ సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలి
■ గిరిజనుల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వం అండ ■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

■ ప్రభాత సమాచారం, దండేపల్లి

మంచిర్యాల జిల్లా దమ్మన్నపేటలో శనివారం ఉదయం నుంచి ఉద్రిక్త పరిస్థితి పరిస్థితి నెలకొంది. అటవీప్రాంతాన్ని ఆక్రమించుకుని పోడు రైతులు గుడిసెలు వెసుకోగా.. అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకున్నారు. శుక్రవారం వారి గుడిసెలను తొలగించేందుకు వెళ్లిన అధికారులపై పోడురైతులు దాడి చేసి, కళ్లల్లో కారం చల్లారు. దీంతో శనివారం మూడు జేసీబీలతో 80 ఏకరాల్లో పంటమొత్తాన్ని ధ్వంసం చేశారు. అటవీశాఖకు చెందిన భూముల్లో గుడిసెలను వేసుకోవడం చట్టవిరుద్ధమని చెప్పేందుకు వెళ్లిన అధికారులపై రైతులు తిరగబడ్డారు. దీంతో పోలీసులు 16 మంది ఆదివాసీ మహిళల్ని అరెస్ట్ చేశారు. సుమారు మూడు గంటలపాటు రైతులు, అటవీశాఖ అధికారుల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది.





14

### రాజీ మార్గంతోనే

## సత్వర న్యాయం

■ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌లు గొప్ప అవకాశం
■ హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి, సుజన కళాసికం
■ మధ్యవర్తిత్వంతో సమస్యలకు శాశ్వత పరిష్కారం
■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..

కోర్టు కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెంచనర్ల భవనంలో జరిగిన మూడవ జాతీయ లోక్ అదాలత్ సేవల, కమ్యూనిటీ మీడియేషన్ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయ మూర్తి మాట్లాడుతూ కోర్టు కేసుల్లో రాజీ మార్గాల ద్వారా ఇరు వర్గాలకూ న్యాయం చేకూరుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు కక్షిదారులు ప్రశాంతంగా జీవించవచ్చని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి సుజన కళాసికం మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు లోక్ అదాలత్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తోందని, వరకట్నం, గృహహింస, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు వంటి కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు.



3

# నలుగురిని మింగిన వాగు

■ ప్రాణాలు తీసిన యూరియా బస్తా
■ మూడు కుటుంబాల్లో విషాదం
■ క్షణాల్లోనే ఆగిన నలుగురి ఊపిరి
■ తల్లీకొడుకు, మరో ఇద్దరు చిన్నారులు
■ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం దాబా గ్రామంలో ఘటన

ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి మండలంలో విషాదం చోటు చేసుకుంది. మండలంలోని ధాబా గ్రామంలో నీటి మడుగులో పడి నలుగురు మృతి చెందారు. గ్రామానికి చెందిన మోర్లే నిర్మలా భాయి ( 35) పొలం పనులకు వెళ్తూ వెంట కుమారుడు మోర్లే గన్ను(12), మరో కుటుంబానికి చెందిన వాడే మహేశ్వరీ(9), శశికళ(9) తీసుకెళ్లింది. అయితే సమీపంలో ఆడుకుంటూ వాగు వద్దకు వెళ్లిన ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తు నీటిలో మునగగా, వారిని కాపాడే ప్రయత్నంలో తల్లి నిర్మలాభాయి కూడా వాగులో పడి మృతి చెందింది.

### విధుల్లో నిర్లక్ష్యం..

14

## ఉద్యోగులపై కలెక్టర్ కొరడా

■ నార్నూర్ కేజీబీవీ ఎస్‌వోపై వేటు..
■ ఉద్యోగం నుంచి తొలగింపు ■ ఉత్తర్వులు జారీ చేసిన పీవో
■ ఇద్దరు సిబ్బందికి పది రోజుల వేతనం కోత



14

## సింగరేణిలో మహిళా ఆపరేటర్లు

■ మైనింగ్‌లో మహిళాసాధికారత దిశగా చర్యలు..
■ ఉపరితల గనుల్లో ఆపరేటర్లుగా అవకాశం
■ సంస్థలోని జనరల్ అసిస్టెంట్లు, బదిలీ వర్కర్లకు ఛాన్స్
■ ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం
■ వివరాలు వెల్లడించిన సీఎండీ ఎన్.బలరామ్ ..

## పెన్‌గంగ భవన్‌కు కలెక్టరేట్..?

■ కలెక్టరేట్ మరో చోటుకు తరలింపు?
■ ఆర్డీవో, అర్బన్ తహసీల్దార్ కార్యాలయాలు కూడా
■ భవనాల కోసం వెతుకులాటలో నిమజ్ఞమైన అధికారులు

నిజాం కాలంలో నిర్మించి సుమారు ఏడున్నర దశాబ్దాల పాటు జిల్లా పాలనకు వేదికైన కలెక్టరేట్ భవనం చరిత్రకు సాక్ష్యంగా నిలిచిపోనున్నట్లు తెలుస్తోంది. శిథిలావస్థకు చేరిన ఈ భవనంలోని ఏ-సెక్షన్ బ్లాక్ బాల్కనీ కూలిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారులు, ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. భవనాన్ని ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి పరిశీలించారు. కార్యాలయం ముందు భాగం పటిష్టంగానే ఉన్నా, భారీ వర్షాల కారణంగా తరలించడమే ఉత్తమమని కలెక్టర్‌కు నివేదిక ఇచ్చినట్లుగా సమాచారం.

వివరాలు 13లో





# నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు

- గోదావరి పుష్కరాల పనులు ప్రారంభించండి...
- కార్యకర్తల కుంటుబాలను ఆదుకుంటాం
- బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయింది
- కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





**మంచిర్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూరు మండల తహసిల్దార్ మల్లికార్జున లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులోని పోలబోయిన రమేష్ ఇంటి నుండి పోలోజి సత్యం ఇంటి వరకు అంచనా విలువ 6 లక్షల 80 వేల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా పథకాలతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పదకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**గోదావరి పుష్కరాల పనులు ప్రారంభించండి...**

చెన్నూర్ మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్‌ను పరిశీలించారు. 2027 లో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. పుష్కర ఘాట్ ప్రాంతంలో త్రాగునీరు, పారిశుధ్యం, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర వైద్య సేవలు ఇతర అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు పుష్కర ఘాట్ వరకు వెళ్లేందుకు ప్రత్యేక ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇతరులు ఎవరైనా వాహన పార్కింగ్ ప్రాంతంలో వాహనాలు నిలిపి నడక ద్వారా పుష్కర ఘాట్ కు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పుష్కరాల నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### జాలం తండా

## అభివృద్ధికి కృషి చేస్తా

**ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యుడు గోడం నగేష్ పేర్కొన్నారు. శనివారం ఇంద్రవెల్లి మండలంలోని జాలం తండా గ్రామంలో ఎంపీ పర్యటించారు. గ్రామస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. ధర్మ రక్షణ కోసం పాటుపడే పార్టీ బీజేపీ అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు త్వరలో ప్రహరీ గోడ నిర్మిస్తామని, హనుమాన్ ఆలయం ముందర షెడ్డు, సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

## లోక్ అదాలత్‌లో 39 కేసుల పరిష్కారం

**చెన్నూర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** చెన్నూరు మున్సిఫ్ కోర్టు ఆవరణలో జడ్జి పర్వతపు రవి ఆధ్వర్యంలో జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహించారు. లోక్ ఆదాలత్‌లో మొత్తం 1050 కేసులు పరిశీలనకు రాగా డ్రంక్ అండ్ డ్రైవ్, న్యూసెన్స్ కేసులు 938 బ్యాంక్ లావాదేవీల కేసులు 42 పరిష్కరించినట్లు పేర్కొన్నారు. 39 క్రిమినల్, 2 సివిల్ కేసులను ఇరు వర్గలా రాజీ మేరకు జడ్జి రవి సమక్షంలో పరిస్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీస్ అధికారులు, వివిధ బ్యాంక్ మేనేజర్‌లు పాల్గొన్నారు.



# అక్టోబర్ 31లోగా రబీ సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి





### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** 2024-25 రబీ సీజన్‌కు సంబంధించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను అక్టోబర్ 31వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సి.ఎం.ఆర్. లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 రబీ సీజన్ కు సంబంధించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను అక్టోబర్ 31వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యాన్ని ప్రతి రోజు మిల్లింగ్ చేసి సి.ఎం.ఆర్. చేయాలని, గడువులోగా సి.ఎం.ఆర్. లక్ష్యాలు పూర్తి చేయని రైస్ మిల్లులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో షూరిటీలు


**సంతకం ఫోర్జరీ కేసులో 17 మందిపై కేసు, 8 మంది అరెస్ట్ - వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ అధికారి సంతకం ఫోర్జరీ చేసి, నకిలీ షూరిటీ డాక్యుమెంట్‌లు సబిట్ చేసి బెయిల్ ఇప్పించడంలో కోర్టునే తప్పుదోవ పట్టించిన ఘటనలో బ్రోకరిజం చేసిన 17 మందిపై కేసులు నమోదు చేయగా, 8 మందిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శనివారం ఆదిలాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. తలమడుగు మండలం కొత్తూరు గ్రామ పంచాయతీ కారోబార్ అభిలాష్ రెడ్డి, బ్రోకర్ సయ్యద్ ఇర్ఫాన్ ఓ కేసు విషయములో గ్రామ కార్యదర్శి రాహుల్ సంతకాన్ని ఫోర్జరీ చేసి, నకిలీ గృహ విలువ త్రాలను, పన్ను రసీదులను సృష్టించారన్నారు. ఓ కేసులో నేరస్తులకు కోర్టు నుండి బెయిల్ ఇప్పించడంతో పాటు వాహనాన్ని, సెల్‌ఫోను రిలీజ్ చేయించారు. ఈ కేసులో తన సంతకాన్ని ఫోర్జరీ చేసారని కార్యదర్శి రాహుల్ ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశామన్నారు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు 17 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమన్నారు. ఇప్పటికే కేసులో 8 మందిని అరెస్టు చేశామని మిగతావారు పరారీలో ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో నిందితులు న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. మీడియాలో సమావేశంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, సీఐ నాగ్ రాజ్ ఉన్నారు.

## వణికిస్తున్న సీజనల్ వ్యాధులు

**కుభీర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** కుభీర్ మండలంలోని పల్లెలు గిరిజన తండాల్లో రోజు రోజుకు వైరల్ ఫీవర్స్, నీళ్ల విరేచనాలతో జనాలు మంచాన పడుతున్నారు. కుబీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు 100 నుండి 150 వరకు ఓపీ సంఖ్య వస్తున్నది. గురువారానికి ఈ సంఖ్య 200 వరకు చేరుతున్నది. ఇటీవల కురిసిన వర్షాలకు నీళ్ల విరేచనాలు బాధపడుతున్న బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నది. ఇంటింటికి ఒకరు ఇద్దరు చొప్పున వైరల్ ఫీవర్ బారిన పడి చికిత్స పొందుతున్నారు. గిరిజన తండాలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. నిరుపేదలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాలంటేనే టెస్టులు, మందులకు ఎంత ఖర్చవుతుందోనని భయపడుతున్నారు. ఫిమేల్ స్టాఫ్ నర్స్ లేకపోవడంతో మహిళా రోగులు తమ సమస్యలను చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. రౌండ్ ది క్లాక్ పీఎస్సీలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలని మండల వాసులు కోరుతున్నారు.



# సెలవుల్లో.. శాశ్వత సెలవు

- నలుగురిని మింగిన వాగు
- ప్రాణం తీసిన యూరియా బస్తా
- మూడు కుటుంబాల్లో విషాదం
- క్షణాల్లోనే ఆగిపోయిన నలుగురి ఊపిరి
- మృతుల్లో తల్లీకొడుకు, మరో ఇద్దరు చిన్నారులు
- కుమ్రంభీం జిల్లా దాబా గ్రామంలో విషాదం..





**వాంకిడి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** వాంకిడి మండలం దాబా గ్రామంలో శనివారం మూడు కుటుంబాల్లో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన నలుగురు ఒకే రోజు ప్రమాదవశాత్తు నీట మునుగడంతో బంధువుల రోదనలు మిన్నంటాయి. దాబా గ్రామానికి చెందిన మోహర్లే మహేందర్, నిర్మలాబాయి(33) దంపతులకు కుమార్తే లలిత(14) కుమారుడు గణేశ్(12) ఉన్నారు. శనివారం యూరియా సంచులు కడిగేందుకు నిర్మలాబాయితో పాటు లలిత, గణేశ్ వీరి సమీప బంధువులు ఆదే శేఖర్ కుమార్తే ఆదే శశికళ((8) వాడై వార్లు కుమార్తే మహేశ్వరి (10)తో కలిసి సమీపంలోని వాగుకు వెళ్లారు. యూరియా సంచులు కడుగుతున్న సమయంలో ఒక సంచి నీటిలో కొట్టుకుపోయింది. గణేశ్ సంచిని పట్టుకోవడానికి వెళ్తున్న క్రమంలో వాగులో నీరు ఎక్కువగా ఉండడంతో మునిగి పోయాడు. కుమారుడిని వెతికేందుకు వెళ్లిన తల్లి నిర్మలాబాయి సైతం నీటిలో మునిగి పోయింది. వాగు ఒడ్డున ఉన్న శశికళ, మహేశ్వరి వారి కోసం వెళ్లగా నీటిలో మునిగి పో యారు. వాగు సమీపంలో ఉన్న లలిత తండ్రికి, స్థానికులకు సమాచారం అందించింది. గ్రామస్థులు అక్కడికి చేరుకుని మృతదేహాలను బయటకు తీశారు. సమాచారం మేరకు సీఐ సత్య నారాయణ, ఎస్సై మహేందర్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెసుకున్నారు. ఎస్పీ ప్రశాంత్ పాటిల్ వివరాల అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాలకు పంచనామా చేశారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. గణేశ్ మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. శశికళ, మహేశ్వరి వాంకిడిలోని గ్లోబల్ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నారు.











### జాతీయ లోక్ అదాలత్‌లో

## 3 వేల 500 కేసుల పరిష్కారం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ వీరయ్య

**మంచిర్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** జాతీయ అదాలత్ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని న్యాయస్థానాలకు సంబంధించిన 3 వేల 500 కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ వీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశానుసారం దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎ. నిర్మల, సీనియర్ సివిల్ జడ్జ్ డి. రామ్ మోహన్ రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జిలు కవిత, నిరోష, కృష్ణ తేజ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ రాజీమార్గంతో ఇరువర్గాల వారిని కేసుల నుండి విముక్తి పొందాలని, ఇందుకు రాజీమార్గమే రాజ మార్గమని తెలిపారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 9 లోక్ అదాలత్ బెంచ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 3 వేల 500 కేసులలో 30 సివిల్ దావాలు, 15 వాహనం పరిహారం కేసులు, 339 క్రిమి నల్ కేసులు, 43 సైబర్ క్రైములు, మద్యం సేవించి నడిపిన వాహనం కేసులు, 45 ప్రిలిటిగేషన్ కేసులు, ఇతర కేసులు 3 వేల 100 కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బార్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యా, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట


### మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ



**జన్నారం, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి పెద్దపీట వేస్తుందని జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండలంలోని గాంధీ నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు చక్కటి చదువును అందిస్తున్నామన్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్య రంగాన్ని మెరుగు పరచడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుంది అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద ప్రజలకు, సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ప్రజలు ప్రభుత్వానికి బాసటగా నిలవాలని కోరారు కార్యక్రమంలో జన్నారం మాజీ సర్పంచి అజ్మీర నందు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఇంధన్ పల్లి విద్యార్థి

**జన్నారం, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం అదిలాబాద్ జరిగిన జోనల్ స్థాయి స్విమ్మింగ్ పోటీలలో (అండర్-14ఇయర్స్) 50మీటర్లు బటర్ ఫ్లై విభాగంలో మండలంలోని ఇంధన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి చదువుతున్న రేవంత్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజేందర్, ఫిజికల్ డైరెక్టర్ శివనూరి తిరుపతి తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ .. త్వరలో రాష్ట్రస్థాయిలో జరిగే స్విమ్మింగ్ పోటీలలో పాల్గొంటారని వెల్లడించారు. విద్యార్థి రాష్ట్రా స్థాయికి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు.






### కలెక్టర్‌ను కలిసిన

## జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి

**నిర్మల్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** కామారెడ్డి జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న దయానంద్ బదిలీపై నిర్మల్ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. దయానంద్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్, క్రమశిక్షణతో పనిచేస్తూ, షెడ్యూలు కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, మరింత మందికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

## భారీ వర్షానికి కూలిన ఇల్లు

**మందమర్రి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలో మందమర్రిలో శుక్రవారం అర్ధరాత్రి వరకు కురిసిన భారీ వర్షానికి మందమర్రి యాపల్ దుబ్బగూడెం శివకేశవ ఆలయం ముందు గల నడిమెట్ల పోచం అనే నిరుపేద ఇల్లు కూలిపోయింది. రాత్రి సమయంలో వాళ్లు ఆ ఇంట్లో లేకపోవడంతో భారీ ప్రాణనష్టం తప్పింది. రెక్కాడితే కానీ డొక్కాడని ఈ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఏదైనా ఆర్థిక సాయం అందించాలని వేడుకుంటున్నారు. అదే విధంగా ఇందిరమ్మ గృహకల్ప కింద పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని స్థానికులు, ఏరియా వాసులు కోరుతున్నారు.



# నష్టపరిహారం చెల్లించాలి



**జన్నారం, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** అడవి పందులు పంట ధ్వంసం చేసిన రైతులకు అటవీ అధికారులు పంట నష్ట పరిహారం అందించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎస్కే అబ్దుల్లా సీపీఐ (ఎం) జన్నారం మండల కార్యదర్శి కనికరం అశోక్ అన్నారు. శనివారం మండలంలోని ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని గోండు గూడెంకు చెందిన వెడమ మారుతి, దుర్గం శంకరయ్య ఇతర రైతుల మొక్కజొన్న పంటలను అడవి పందులు ధ్వంసం చేయగా ఆ పంటలను వారు పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆ గ్రామంలో రైతుల మొక్కజొన్న జొన్న పంటలు దాదాపు 6 ఎకరాల వరకు అడవి పందులు ధ్వంసం చేశాయన్నారు. ఒక ఎకరానికి 50 వేల వరకు నష్టం జరిగిందని అటవీ శాఖ అధికారులు సర్వే నిర్వహించి, అడవి పందులు ధ్వంసం చేసిన పంటలను గుర్తించి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వ అధికారులను కోరుతున్నామన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అన్నారు.

# తిరగబడ్డ ఆదివాసీలు

- అటవీ శాఖ సిబ్బందిపై ఆదివాసీల దాడి
- గుడిసెలు తొలగించడంపై ఆగ్రహం
- కళ్లలో కారం కొట్టి అటాక్
- దాడిలో అటవీ సిబ్బందికి గాయాలు
- కేసు నమోదు చేసిన పోలీసులు
- గిరిజనులను అరెస్ట్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- మంచిర్యాల జిల్లా దండేపల్లిలో హైటెన్షన్





**దండేపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం దమ్మన్నపేటలో శనివారం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆదివాసీలు అటవీ ప్రాంతంలో వేసుకున్న గుడిసెలను ఫారెస్ట్ అధికారులు తొలగించారు. దండేపల్లి మండలం లింగాపూర్ అటవీ బీట్లో పరిధిలో దమ్మన్నపేట, మామిడిగూడలో కొందరు ఆదివాసీలు గుడిసెలు వేసుకున్నారు. ఈ విషయం తెలిసి అధికారులు దమ్మన్నపేట్ వెళ్లి గుడిసెలు వేసుకోవడం తప్పని చెప్పారు. రెండు వందల మందికి పైగా ఫారెస్ట్, పోలీస్ సిబ్బందిని అడవిలో మొహరించి గిరిజనులను అరెస్ట్ చేసి దండేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దండేపల్లి మండలంలోని దమ్మన్నపేట, మామిడిగూడ గ్రామాలకు చెందిన ఆదివాసి గిరిజనులు గత మూడు నెలల నుండి లింగాపూర్ బీట్ దమ్మన్నపేట లోని 380 సర్వే నంబర్ రిజర్వు అటవీ భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. మొక్కజొన్న, కంది, పత్తిలాంటి పంటను సాగుచేసుకుంటున్నారు. భూమి చదును చేస్తున్నా సమయంలో ఫారెస్ట్ అధికారులు చాలా సార్లు అడ్డుకొని కేసులు నమోదు చేసిన ఆక్రమిత స్థలాలనుంచి వెళ్ళలేదు. ఈక్రమంలో శుక్రవారం సాయంత్రం ఫారెస్ట్ సిబ్బంది పై గిరిజనులు కారం పొడి చల్లి దాడి చేశారని పోలీస్ లకు ఫిర్యాదు చేశారు. దీనికి ప్రతిచర్యగా శనివారం ఉదయం భారీగా ఫారెస్ట్ సిబ్బంది గిరిజనులు వేసిన పంట మొక్కలు ధ్వంసం చేస్తు, గిరిజనులు వేసిన గుడిసెలు తొలగించడానికి ప్రయత్నం చేశారు. జేసీబీ సహాయంతో రిజర్వ్ ఫారెస్ట్ భూమి చుట్టూ ట్రెంచ్ తీశారు. పంట మొక్కలు తొలగిస్తున్న అధికారులను ఆదివాసీ మహిళలు అడ్డుకొంటారానే ఉద్దేశ్యంతో 16 మంది మహిళలను ముందుగా అరెస్ట్ చేసి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటన స్థలానికి వెళ్లిన విలేకరులను కూడా అనుమతించకపోవడంతో విలేకరులు అక్కడే రోడ్డుపై బయటయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జన్నారం ఎఫ్‌డీవో రామ్మోహన్ మాట్లాడుతు విధుల్లో భాగంగా అటవీ భూమిని అక్రమంగా ఆక్రమించి పంటలు వేసిన వారిపై పోలీసులకు పిర్యాదు చేసి అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించమన్నారు.

**స్నానం చేస్తున్న తమను ఫారెస్ట్ వాళ్లు వీడియో తీశారు...**



శుక్రవారం సాయంత్రం తాము సమీప వాగులో స్నానం చేస్తుండగా పొదల చాటునుంచి ఫారెస్ట్ సిబ్బంది వీడియోలు, ఫొటోస్ తీశారని గమనించిన తాము కేకలు



వేయడంతో తమ వాల్లు రావడంతో పారిపోయారని చాటుగా వీడియోలు, ఫొటోస్ ఎందుకు తీశారని కారం చల్లమని అన్నారు. పోడు రైతులు అధికారులపై తిరగబడటంతో చేసేది లేక వారు వెనుదిరిగారు. అరెస్ట్ చేసిన ఆదివాసీ మహిళలను విడుదల చేయాలని పోలీసుల్ని డిమాండ్ చేయడంతో.. దమ్మన్నపేటలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.



# సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలి





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో డి.సి.పి. ఎ.భాస్కర్‌తో కలిసి దండేపల్లి మండలం దమ్మన్నపేట గ్రామ గిరిజనులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలని, దాడులకు పాల్పడకూడదని తెలిపారు. ఈ నెల 12వ తేదీన దండేపల్లి మండలం దమ్మన్నపేట, మామిడిగూడ గ్రామాలలో జరిగిన ఘటనపై దమ్మన్నపేట గ్రామ గిరిజనులతో సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా సామరస్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. అటవీ ప్రాంతాలలో కమ్యూనిటీ ఫారెస్ట్ మేనేజ్మెంట్ క్రింద గిరిజనులు వెదురు పంట సాగుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అటవీ ప్రాంతాలలోని గిరిజనులు అటవీ భూములలో వెదురు పంట సాగు చేసేందుకు గుంతలు త్రవ్వడం, మొక్కలకు నీటిని అందించడం, యూరియా ఇతర పనులకు నిధులు మంజూరు చేయడమే కాకుండా వెదురు పంటను విక్రయించుకుని ఆదాయం పొందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, గిరిజనులు ఆర్థికంగా ఎదిగేందుకు చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భౌతిక దాడులకు పాల్పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గిరిజనుల ప్రతినిధులు పాల్గొన్నారు.



## లిఫ్టులో ఇరుక్కున్న వృద్ధురాలు, పేషెంట్స్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
రిమ్స్ ఆస్పత్రిలో లిఫ్ట్ నిర్వాహణ గాడి తప్పింది. ఇప్పటికే అనేక మార్లు మొరాయిస్తు సేవలు నిలిచిపోయి రోగులు, సహాయకులు ఇబ్బందులు పడుతుండగా తాజాగా శనివారం సాంకేతిక సమస్య తలెత్తడంతో మధ్యలోనే ఆగిపోయింది. ఆస్పత్రికి వచ్చిన ఓ వృద్దురాలు అందులో ఇరుక్కుని ఆందోళనకు గురయ్యారు. సిబ్బంది వెంటనే అప్రమత్తమై అతి కష్టం మీద గ్రిల్స్ ను తొలగించి ఆమెను లిఫ్ట్ నుంచి బయటకు తీయడంతో ఊపిరి పీల్చుకుంది. లిఫ్టులు తరుచూ మొరాయిస్తుండటంతో మెట్ల మార్గంలో పై అంతస్తులకు వెళ్లి వచ్చేందుకు రోగులు, సహాయకులు ఇబ్బందులు పడుతున్నారు. లిఫ్ట్ సక్రమంగా పనిచేసేలా చూడాలని కోరుతున్నారు.

## రాజీయే రాజమార్గం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
రాజీయే రాజమార్గమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ అన్నారు. శనివారం ఆసిఫాబాద్ జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలల్లో 8,811 కేసులు పరిష్కరించడంతో పాటు రూ.2కోట్ల 76లక్షల 86వేల 287 చెల్లింపులు జరిగాయ న్నారని ఆయన పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా తమ సమస్యలను పరిష్కరించి. సమయంతో పాటు డబ్బు ఆధా చేసుకోవాలని సూచించారు.

## జిల్లా వాసికి గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు

**మంచిర్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా వాసి వేముల అశోక్‌కు గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు రావడం అభినందనీయమని, షార్ట్ ఫిలిమ్స్‌కు పాటలు రాసి తన ప్రతిభను కనబరిచి ప్రేక్షకుల మన్ననలు అందుకుంటున్న అశోక్ ను జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్టీపీసీ ఇండియా) వివిధ రంగాలలో కృషి చేసిన వారికి ఈ నెల 19న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకోబోతున్న సందర్భంగా బీసీల ముద్దుబిడ్డ వేముల అశోక్ కి బీసీ సమాజం పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ఫిలిం ఇండస్ట్రీలో



మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ఎంకన్న, చెలిమెల అంజన్న, అంకం సతీష్, ఆరెంధుల రాజేశం, అఫ్రోజ్, నేరటి శంకరన్న, సత్యనారాయణ, ప్రభు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ బాలు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**మంచిర్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
దివంగత ప్రముఖ సినీ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం కాంస్య విగ్రహాన్ని మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కళా సమితి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సిరికొండ బోస్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25న ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు.



## ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలంలోని చర్లపల్లి శివారులోని పంట పొలాల్లో విద్యుత్ తీగలు కిందికి వంగి ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. పంట పొలాల్లో పనిచేసే రైతులకు నిత్యం ప్రాణ సంకటంగా మారాయి. విద్యుత్ తీగలు కిందికి వంగి పంట పొలాలకు దగ్గరగా వేలాడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశాలున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయాలని రైతుల కోరుతున్నారు.





# మత్స్యశాఖ మహిళా సంఘాలకు ప్రభుత్వం చేయూత

■ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**మంచిర్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ జిల్లాలోని మత్స్యశాఖ మహిళా సంఘాలకు చేయూత అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ లతో కలిసి మత్స్యకారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఇందిరా మహిళా శక్తి పథకం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు ఇతర కార్యక్రమాల ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో మత్స్యశాఖ మహిళా సహకార సంఘాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ప్రతిపాదిత మహిళా సహకార సంఘాన్ని తెలంగాణ సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 132 సంఘాలు నమోదు అయి ఉన్నాయని, సంఘ సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే ప్రభుత్వం 5 లక్షల రూపాయల వరకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో మత్స్యకారుల మహిళా సంఘాలకు ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని,




అధికార యంత్రాంగం సమన్వయంతో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం 134 మంది మత్స్యకార సహకార సంఘ సభ్యులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తండాల్లో లోపించిన పారిశుధ్యం

**కాసిపేట, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట మండలంలోని పలు గిరిజన తండాల్లో పారిశుధ్యం లోపించింది. మురికి కాలువులు శుభ్రం చేయకపోవడంతో ఇళ్లలోకి మురికి నీరు చేరుతుందని లంబాడీతండా(కే) గ్రామస్థులు శనివారం నిరసన తెలిపారు. గతంలో నేషనల్ హై వే పనులు జరుగుతున్న సమయంలో కల్వర్టును పూర్తిగా తొలగించారని దీంతో సోమగూడెంలోని డ్రైనేజీ, మురుగు నీరు లంబాడీ తండా (కే)లోని ఇళ్లలోకి చేరుతుందని వాపోయారు. దీని వల్ల రోగాల పాలవుతున్నామని మండిపడ్డారు. వర్షకాలం కావడంతో మురుగు నీరు చెత్త చెదరం నిలువతో దోమలు వ్యాపించి విష జ్వరాలపాలవుతున్నామని, సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. క్లోరినేషన్ లేక దోమలతో రోగాల బారిన పడుతున్నా పట్టించుకునే నాథుడే లేడని, అసలు అధికారులు ఉన్నారా అని మండి పడ్డారు. గ్రామంలో వీధి దీపాలు లేవని, పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, అధికారులు సమస్యను పరిష్కరించాలన్నారు.



## ఎల్ఐసీ భవన నిర్మాణానికి నిధులు

**నిర్మల్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎల్ఐసీ యూనియన్ భవన నిర్మాణానికి ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా రూ.5 లక్షలను మంజూరు చేసినట్టు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మంజూరైన ప్రోసిడింగ్ పత్రాన్ని యూనియన్ సభ్యులకు అందజేశారు. నిధులను మంజూరు చేసినందుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి యూనియన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి, సన్మానించారు.



# సీతారాం ఏచూరికి ఘన నివాళి

**తాండూర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
సీపీఎం జాతీయ మాజీ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని శనివారం తాండూర్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ భారతదేశ రాజకీయ రంగంలో సీపీఎం పార్టీ యోధుల్లో ఒకరైన సీతారాం ఏచూరి పేదల పక్షపాతిగా పనిచేశారని కొనియాడారు. రైతు,కార్మిక, ఉద్యోగ రంగ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేశారని అన్నారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని చాటిచెప్పి దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దుర్గం నాన్నయ్య, వేల్పుల శంకర్, బొల్లం రాజేశం, కే బాపు, తిరుపతి, వడ్నాల చందు,




రామచందర్, తన్నీరు శ్రీనివాస్, సాబీర్, మారెల్లి బుచ్చన్న, లక్ష్మయ్య, చందు, బొమ్మ మల్లేష్, లింగయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై అవగాహన

**జన్నారం, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ హెల్త్ అసిస్టెంట్ కమలాకర్ అన్నారు. శనివారం మండలంలోని తపాలాపూర్ గ్రామంలో సిద్ధి వినాయక గ్రామ సమైఖ్య మహిళా సంఘం మహిళలకు, గ్రామ ప్రజలకు వర్షాకాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టిక ఆహారం, రక్తహీనత మరియు దోమల వల్ల కలిగే మలేరియా డెంగ్యూ ఫైలేరియా వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం కనుక దోమలు అధికంగా వృద్ధి చెందే అవకాశాలు ఉన్నందున ఇళ్ల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగునీటి కుంటలు లేకుండా చూసుకోవాలన్నారు. ఆ మురుగునీటి కుంటలపై ఈగలు దోమలు వాలి మలేరియా డెంగు ఫైలేరియా లాంటి ప్రాణాంతకారమైన వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి కొమురవెల్లి,వివో ఏలు దుంపల రమాదేవి శ్రీనివాస్ ఆశా కార్యకర్తలు లలిత, విజయ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ముత్తన్న సేవలు మరువలేనివి

**లక్ష్మణచందా, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
లక్ష్మణచందా మండలం కనకాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దేవన్న నిన్న మృతి చెందారు. విషయం తెలుసుకొని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శనివారం కనకపూర్‌లో సుక్కు ముతన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి, సుక్కు ముతన్న సేవలను స్మరించుకున్నారు.



# భారీ వర్షాలకు నీట మునిగిన పంటలు

■ విపత్తుపై మొద్దు నిద్ర వీడని కాంగ్రెస్ సర్కారు
■ మంత్రి సమీక్షించిన ఫలితం శూన్యం
■ సాయం కోసం అన్నదాతల ఎదురుచూపులు

**మందమర్రి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
మండలంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లోని పంట పొలాలు, పత్తి చేలు నీట మునిగి అన్నదాతకు తీవ్ర నష్టం మిగిల్చింది. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు మండలం లోని వాగులు పొంగిపొర్లాయి. భారీ వర్షాల మూలంగా మండలంలోని కొండెంగల వాగు ఉధృతంగా ప్రవహించడంతో వాగు నీటి ప్రవాహ దాటికి పంటలు కొట్టుకు పోయాయి. మండలంలోని పొన్నారం, ఆదిల్ పేట, వెంకటాపూర్ గ్రామ పంచాయతీల పరిధిలో వరి పొలాలు, పత్తి చేలు నీట మునుగగా నీటి ప్రవాహదాటికి పంటలు కొట్టుకు పోయాయి. అంతేకాకుండా వాగు నీరు పొలాలకు చేరి ఇసుక మేట వేయడంతో పంట పొలాలు పనికిరాకుండా పోయాయని, ఆరుగాలం శ్రమించి పండించిన పంట వర్షాపరమైందని పలువురు రైతులు కన్నీటి పర్యంత మయ్యారు. ప్రభుత్వం రైతులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని పలువురు రైతులు కోరారు.

**ఒరిగిన విద్యుత్ స్తంభాలు...**
గతరాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లాయి. వాగు నీటి ప్రవాహ దాటికి సమీపంలోని పంట పొలాలకు వర్షం నీరు చేరాయి. పొలాల మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంబాలు వరద నీటికి నేల కూలాయి. వర్షం మూలంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో పెద్ద ప్రమాదం తప్పిందని రైతులు తెలిపారు. పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు ఉండడంతో సరఫరాను అధికారులు నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్తులు, రైతులు కోరారు.





# అర్ధరాత్రి వైద్య సిబ్బందిపై దాడి

■ వైద్య సిబ్బంది రక్షణ కల్పించాలని డిమాండ్

**బోథ్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రంలోని బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది పై శుక్రవారం అర్ధరాత్రి కొంతమంది యువకులు దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం అర్ధరాత్రి కనుగుట్ట గ్రామానికి చెందిన ఓ యువతి గుర్తు తెలియని మందు తాగడంతో కుటుంబసభ్యులు గమనించి బోథ్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు. అయితే వైద్య సిబ్బంది ఆ యువతికి వైద్యం అందిస్తుండగానే ముగ్గురు యువకులు వైద్య సిబ్బందిపై దాడి చేసినట్లు సిబ్బంది తెలిపారు. అయితే శనివారం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఓపి సేవలు నిలిపి వేసి ఆసుపత్రి ముందర నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి సమయంలో విధుల్లో ఉన్న డ్యూటీ డాక్టర్ మిథిలేష్ మాట్లాడుతూ.. పేషెంట్ కంటిన్యూ వాంతులు చేసుకుంటుండంతో ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశామని, అకారణంగా సిబ్బందిపై పేషెంట్‌తో వచ్చిన వారు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. విధుల్లో ఉన్న సిబ్బందిపై దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయం పై ఆస్పత్రి సూపరిండెంట్ కే.రవికుమార్ మాట్లాడుతూ .. ఇటువంటి దాడులు గతంలో కూడా జరిగాయని, శుక్రవారం అర్ధరాత్రి ముగ్గురు వ్యక్తులు డ్యూటీలో ఉన్న డాక్టర్‌తో గొడవ పడి, దుర్భాషలాడుతూ వైద్య సిబ్బందిపై దాడి చేశారన్నారు. దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా వెంటనే పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నామని తెలిపారు. ఆసుపత్రి వద్ద వై ద్యులు, సిబ్బంది ఆందోళన చేస్తున్నారనే సమాచారం తెలు సుకుని బోథ్ ఎస్సై శ్రీసాయి ఆసుపత్రికి చేరుకున్నారు.

## ఓపీ పి సేవలు బహిష్కరించి నిరసన తెలిపిన వైద్య సిబ్బంది..



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది శనివారం ఓపి సేవలను బహిష్కరించి నిరసనకు దిగారు. శుక్రవారం రాత్రి కనుగుట్ట గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పురుగుల మందు తాగిన యువతిని చికిత్స నిమి త్తం ఆసుపత్రికి తీసుకువచ్చారు. ప్రథమ చికిత్స చేసిన అనంతరం డ్యూటీ డాక్టర్ పెషేంట్‌ను రిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ సందర్భంలోనే రిమ్స్ ఎందుకు రిఫర్ చేస్తున్నారని ఇక్కడే చికిత్స చేయాలని పేషెంట్ బంధువులు దూషిస్తూ ఆస్పత్రి సిబ్బందిపై దాడి చేశారని వైద్య సిబ్బంది ఆరోపించారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు వచ్చి ఆసుపత్రిలో ఔట్ పోస్టు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన సద్దు మణిగింది.

---



## మంచిర్యాలలో వందే భారత్ స్టాప్

### సికింద్రాబాద్ మార్గంలో అదనపు సౌకర్యం

**మంచిర్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల రైల్వే స్టేషన్‌కు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు స్టాప్ కల్పిస్తూ, కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీపి కబురు అందించారు. ఈ సందర్భంగా సీనియర్ రైల్వే అధికారులు శనివారం ప్రకటన విడుదల చేశారు. నాగ్‌పూర్ - సికింద్రాబాద్ - నాగపూర్ మార్గంలో నడిచే 20101, 20102 వందే భారత్ ఎక్స్‌ప్రెస్కు మంచిర్యాలలో కొత్త స్టాప్ కలగడం వల్ల జిల్లా ప్రజలకు ప్రయాణ సౌకర్యం ప్రజలకు మరింత చేరువ కానుందన్నారు. ఇప్పటివరకు ఈ రైలు కాజీపేట, రామగుండం, బల్హార్షా, సేవాగ్రామ్, చంద్రపూర్ స్టేషన్లను కలుపుతూ ప్రయాణ సేవలు కొనసాగుతుండగా అదనపు స్టాప్ ఏర్పాటుతో మంచిర్యాల మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు ఇది మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవకానుంది. వేగవంతమైన, సౌకర్యవంతమైన పగటి ప్రయాణం అందించే ఈ రైలు వల్ల వాణిజ్యం, వర్తకం, సామాజిక-ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కాన్నున్నాయని అధికారులు తెలిపారు. నాగపూర్ నుండి ఉదయం 5 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12:15 సికింద్రాబాద్‌కు చేరుతుంది. సికింద్రాబాద్ నుండి మధ్యాహ్నం ఒంటిగంటకు బయలుదేరి రాత్రి 8:20 నాగపూర్‌కు చేరుకుంటుంది.

---

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రాణాలతో చెలగాటం

మానవ హక్కుల సంఘం ఖానాపూర్ అధ్యక్షుడు షేక్ షకీల్

**ఖానాపూర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
అరకొరా జీతాలతో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు జీతాలు లేవని ప్రాణాలు కోల్పోవడం, కుటుంబాలను అనాధలుగా చేయడం సరికాదని, జీవితాన్ని పోరాడి గెలవాలని మానవాక్కుల సంఘం ఖానాపూర్ అధ్యక్షులు షేక్ షకీల్ పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా ఎంపీడీవో కార్యాలయంలో ఈ పంచాయతీ ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఏలేటి సోమిరెడ్డి అనే వ్యక్తి శుక్రవారం సాయంత్రం ఆర్థిక ఇబ్బందులతో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో స్పందించారు. తాము కూడా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నప్పటికీ గత ఆరు నెలలుగా ఎటువంటి జీతాలు లేకున్నా కుటుంబాలు నెట్టుకు వస్తున్నామని అయితే ఈ పరిస్థితుల్లో కుటుంబాలను విడిచిపెట్టి ప్రాణాలు తీసుకోవడం వంటి నిర్ణయాలకు తావు ఇవ్వకూడదని సాధ్యమైనంత పోరాడి, అక్రమాలు ఎక్కడ జరుగుతున్నాయో దానిపై యుద్ధాలు చేయాలని అందుకోసం రాష్ట్ర కార్యవర్గం తగు నిర్ణయం తీసుకొని, ప్రభుత్వాలను నిలదీసేందుకు సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో ఎన్నో జరిగిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం శోచనీయమని అన్నారు. ఎన్నికల సమయంలో తమను వాడుకొని విడిచిపెట్టడం దారుణమని, కాంట్రాక్టర్లు ప్రభుత్వాలు తమను తమ కుటుంబాలను ఆదుకోవాలని, ప్రతినెలా వేతనాలు ఇస్తే తాము బతుకుతామని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు.



---

## లోక్ అదాలత్‌తో బహుళ ప్రయోజనాలు

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
లోక్ అదాలత్‌లో కేసులో పరిష్కరించుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే. ప్రభాకర్ రావు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్లు ప్రారంభమై య్యాయి. ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి లోక్ అదాలత్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజీ మార్గం ద్వారా పలు కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు శివరాంప్రసాద్, కుమార్ వివేక్, రాజ్యలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

---



### బాలికల వసతి గృహానికి

## కరువైన రక్షణ

### వసతి గృహంలోకి అర్ధరాత్రి పోకిరీలు

**బోథ్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రంలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహానికి సీసీ కెమెరాలు, వాచ్ మెన్ కూడా లేకపోవడంతో వసతి గృహానికి రక్షణ లేకుండా పోతుందని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పలువురు మాట్లాడుతూ వసతి గృహానికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాచ్‌మెన్‌ను నియమించాలని, అంతేగాకుండా కాంపౌండ్ వాల్‌పై ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. అయితే రెండు రోజుల క్రితం ఈ వసతి గృహంలోకి పలువురు యువకులు అర్ధరాత్రి హాస్టల్ భవనంపై నుండి లోపలికి వచ్చారన్న విషయం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ, వసతి గృహం ఇన్చార్జి వలిత దృష్టికి రావడంతో శుక్రవారం వసతి గృహానికి వెళ్లి కేర్ టేకర్, ఏఎన్ఎం, విద్యార్థులతో మాట్లాడి విచారణ జరిపినట్లు తెలిసింది. బాలికల వసతి గృహంలోకి యువకులు వెళ్ళారన్న విషయం బయటకు పొక్కడంతో బోథ్ మండలంలో తీవ్ర చర్చనీయాంశమైంది. ఏది ఏమైనా జిల్లా ఉన్నతాధికారులు బాలికల వసతి గృహం పై దృష్టి సారించి ఇటువంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు, సిబ్బందికి రక్షణగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాచ్‌మెన్‌ను వెంటనే నియమించాలని విద్యా ర్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అయితే ఈ ఘటన పై శనివారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐ వెంకటేశ్వరరావు, ఎంఈఓ మహమ్మద్, ఎస్సై శ్రీ సాయి వసతి గృహానికి వెళ్లి విచారణ చేపట్టారు. అయితే ఈ విషయమై సీఐ వెంకటేశ్వరరావును వివరణ కోరగా వసతి గృహంలోకి యువకులు వచ్చిన ఘటనపై వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.

---

## పార్టీ కార్యకర్తలను వారి కుటుంబాలను ఆదుకుంటాం

**మందమర్రి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
మందమర్రి మండలంలోని రామకృష్ణాపూర్, మందమర్రి పట్టణాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబసభ్యులను మంత్రి వివేక్ పరామర్శించారు. ముందుగా మార్నింగ్ వాక్‌లో భాగంగా శుక్రవారం రోజు కురిసిన వర్షానికి మందమర్రి 19వ వార్డులోని చెంచు కాలనీలోని పలు ఇళ్లలోకి నీళ్లు రావడంతో జలమయమైన ఇళ్ళను చూసి అక్కడి వారి సమస్యలు తెలుసుకొన్నారు. తక్షణమే నివారణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజలింగును ఆదేశించారు. మందమర్రి పాత బస్టాండ్ ఏరియా లోని వెటర్నరీ వైద్యుడు మంచికట్ల రమేష్ తండ్రి శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో రమేష్ ఇంటికి వెళ్ళి తల్లి రాజేశ్వరమ్మను పరామర్శించారు. శ్రీపతినగర్ లోని కోళ్ల రాజిరెడ్డి కుమారుడు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి అధైర్య పడకండి అంటూ అన్ని విధాల ఆదుకుంటాం అని భరోసా ఇచ్చారు. అదేవిధంగా రామకృష్ణాపూర్ లోని మాజీ ఎంపీటీసీ కళ్యాణ్, మాజీ కౌన్సిలర్ తల్లి మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్ళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత చెన్నూరు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి వెంట రాష్ట్ర నాయకులు బండి, సదానందం, మందమర్రి-ఆర్కేపీ పట్టణ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్, పల్లె రాజు, రాగిడి రాంరెడ్డి, సొత్కు సుదర్శన్, పుల్లూరు లక్ష్మణ్, పైడిమల్ల నర్సింగ్, మంతెన భూమయ్య, ఆకారపు రమేష్, ఎండీ సాదిక్, రాయబారపు కిరణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయింది

## బొగ్గు గనుల వేలం పాటలతోనే సింగరేణికి భవిష్యత్తు - మంత్రి వివేక్



ఉపేందర్ గౌడ్, సొత్కు సుదర్శన్, బండి సదానందం యాదవ్, ఎర్ర రాజు, రాకం సంతోష్, ఇసాక్, గణేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, ప్రస్టేషన్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుత్వంపై లేని పోని విమర్శలు చేస్తున్నాడని రాష్ట్ర కార్మిక, గనుల, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. శనివారం మందమర్రిలో నిర్వహించిన విలేకరుల సమావే శంలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. లోటు బడ్జెట్ ఉన్నా సంక్షేమపథకాలకు పెద్ద ఎత్తున నిధులను కేటాయిస్తుందన్నారు. ఫార్ములా వన్ రేస్ కేసులో రూ.50 కోట్ల కుంభకోణానికి సంబంధించి ప్రభుత్వంపై దుర్భాషలాడుతున్న కేటీఆర్ ఎందుకు భయపడుతున్నాడన్నారు. బీఆర్ఎస్ కుంభకో ణాల్లో మునిగిపోయిందని, కేసీఆర్ కూతురు కవిత చేస్తున్న ఆరోపణలకు వారి వద్ద జవాబు లేదన్నారు. ప్రభుత్వంపై విమర్శలు మానుకుని ప్రజల కోసం పనిచేస్తే హ ర్షిస్తామన్నారు. కుంభకోణాలు చేసిన వారికి శిక్ష తప్పదన్నారు. సింగరేణిలో ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పడాలంటే తప్పనిసరిగా బొగ్గు గనుల వేలం పాటలు అవసరమన్నారు. వేలం పాటలో పాల్గొంటామని ఉపముఖ్యమంత్రి చెప్పడం హర్షించదగ్గ పరిణామమన్నారు. ఈ నెల 15న జరగనున్న కేబినెట్ సమావేశంలో ముఖ్య మంత్రి పలు కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నారన్నారు. సమా వేశంలో కాంగ్రెస్ నాయకులు



## వరద నీరు రాకుండా చర్యలు చేపడతాం

**మందమర్రి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
వర్షాలతో వరద నీరు చేరుతున్న కాలనీల్లో నీరు చేరకుండా తగిన చర్యలు చేపడ తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీలో వర్షాలకు వరద నీరు చేరిన చెంచు కాలనీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పర్యటించారు. ప్రజలను సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ కాలనీల్లో అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు వచ్చేలా చూస్తానని తెలిపారు. పట్టణంలోని 19 వ వార్డ్ విద్యానగర్, చెంచు కాలనీ తదితర ప్రాంతాలలో ఆయన పర్యటించి స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. నిన్న రాత్రి కురిసిన వర్షానికి కాలనీ సమీపంలో ఉండే వాగు ఉప్పొంగి వాగు నీరు ఇళ్లలోకి చేరి ఇళ్లంతా బురద మయం అయి ఇంట్లోని నిత్యావసర సరుకులు తడిసి ముద్ద య్యాయని పలువురు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. బాధితులు అధైర్య పడవద్దని త్వరలోనే సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం రోడ్డు ప్రమా దంలో గాయపడ్డ కాంగ్రెస్ నాయకులు ఎండి పాషా, కనకం రామకృష్ణలను పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన శంకరయ్య, అరుణ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**నిత్యావసర సరుకులు పంపిణీ...**
నిన్న కురిసిన వర్షానికి నిత్యావసర సరుకులు కోల్పోయిన బాధిత కుటుంబాలకు మంత్రి వివేక్ ఆదేశాల మేరకు నిత్యా సరుకులు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రెవెన్యూ అధికారులు బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారు. వర్షంతో నిత్యావసర సరుకులు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# పలకరిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ

**ఉట్నూర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని శాంతినగర్ గంగన్నపేట గ్రామాల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పర్యటించారు. వార్డుల్లో తిరుగుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలపై ఆరాతీశారు. వార్డుల్లో డ్రైనేజీ సమస్యతోపాటు కొందరు ఫించన్లు రాలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అర్హులైన వారికి పింఛన్లు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్య కూడా త్వరగా పరిష్కరిస్తామన్నారు. అక్కడే ఉన్న మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న ఇళ్లను, నాళాలను పరిశీలిం చారు. గ్రామ ప్రజలు మురుగునీటి కాలువలు శుభ్రంగా లేకపోవడంతో రోగాల బారిన పడుతున్నామని ఎమ్మెల్యేకు తెలిపారు. సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే



వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించేలా చూడాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

# కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**రెబ్బెన, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. శనివారం రెబ్బెన మండల కేంద్రంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరికిపండ్ల నరహరి ఐఎఎస్ నిర్మించిన ఆలయ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలని తపనలో ఆలయ ఫౌండేషన్ వారు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయటం హర్షణీయమన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేత్ర పరీక్షలపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ 40 సంవత్సరాలు దాటిన వారు పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ ప్రతిని?ధులు పరికిపండ్ల రాము, శోభన్‌బాబు, మిట్టపల్లి రాజేందర్, ప్రజా ప్రతినిధులు ఆజ్మీర శ్యాం నాయక్, వైద్యులు పాల్గొన్నారు.



## విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ పట్టణంలోని హెచ్‌కేజీఎన్ ఫంక్షన్ హాల్‌లో ఉపాధ్యాయులు కోరెంగా సీతారాం పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని, వారికి కుటుంబ సభ్యులతో కలిసి పట్టు వస్త్రాలతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేలాది మందికి విద్యను బోధించి, ఎంతో మందిని మేధావులుగా తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని, నాలుగు గోడల మధ్య బోధించే విద్య దేశ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. తన ఎదుగుదలకు ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం



**జన్నారం, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని తపాలపురం గ్రామంలో ఉన్న ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో ఉన్న విద్యార్థులు శుచీ, శుభ్రతను పాటించాలని హాస్టల్ వార్డెన్ గోపాల్ అన్నారు. శనివారం హాస్టల్లో వసతి పొందుతున్న విద్యార్థుల తల్లి దండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందిస్తున్నామన్నారు. విద్యా ర్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. రాజేందర్, అంగన్వాడీ టీచర్ కవిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బెజ్జూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ

**బెజ్జూర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను కాగజ్‌నగర్ డీఎస్పీ వహిదుద్దీన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. మారుమూల ప్రాంతాల పోలీస్ స్టేషన్లో పోలీసులు అప్రమ త్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు 15న కౌటాల మండల కేంద్రంలో గ్రహణ మొర్రి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలాల్లో అనుమానితులు, వస్తే పోలీసులు పోలీసులకు సమాచారం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బెజ్జూర్ ఎస్సై సర్దార్ పాషా ఉన్నారు.

# రైతులకు అన్నదానం చేసిన కోనేరు కోనప్ప

**బెజ్జూర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రంలో యూరియా కోసం వచ్చిన రైతులకు సిర్పూరం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శనివారం అన్నదానం నిర్వహించారు. యూరియా కోసం వచ్చిన రైతులు ఆకలి కడుపుతో అలమటిస్తూ యూరియా కోసం ఎదురుచూస్తున్నా నేపథ్యంలో ఈ యూరియా కేంద్రానికి సమీపంలో యూరియా రైతుల కోసం ప్రత్యేక అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి కోనేరు కొనప్ప ఆధ్వర్యంలో భోజనం వడ్డించి రైతుల ఆకలి తీర్చారు. ఈ కార్యక్రమంలో బెజ్జూరు మండల కోనేరు నాయకులు, కోనేరు అభిమానులు, కోనేరు యువకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ విఫలం

**ఆదిలాబాద్,సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి జోగు రామన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆదిలాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వాతావరణ పరిస్థితుల కారణంగా రైతులు సాగులో ఇబ్బందులు పడుతుంటే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం యూరియాను అందించలేని పరిస్థితుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలను నష్టపోయిన రైతులకు అండగా నిలిచిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుల పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. అన్నదాతకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు. పంటలు నష్టపోయి రైతులు ఆందోళన చెందుతుంటే బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలను నష్టం వివరాలను కేంద్రానికి ఎందుకు తెలియజేయలేదని ప్రశ్నించారు. తెలంగాణ కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఆదిలాబాద్ నుంచి రైతుల సమస్యల కోసం ఉద్యమానికి శ్రీకారం చుడతామని కేటీఆర్, హరీశ్‌రావులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుమన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సాజిదొద్దీన్, అజయ్, గోవర్ధన్, రాజన్న, ధమ్మపాల్, బట్టు సతీశ్, లక్ష్మణ్, దయానంద్, సురేందర్, ముఖీమ్, నరేశ్ పాల్గొన్నారు.




## గిరి గ్రామాల్లో వైద్య శిబిరం



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మండలంలోని శాఖనగొంది, మాలన్ గొంది గిరిజన గ్రామాలలో శనివారం డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మంత్రులను అందజేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి డ్రై డే కార్యక్రమం నిర్వహించడంతో పాటు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు సరిత, ఉత్తం, సమత, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య ఆదేశించారు. శనివారం సాయంత్రం తహసిల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాలకు జెపిఓ లను ప్రభుత్వం నియమించిందని వారితో సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. సాదా బైనమా దరఖాస్తు చేస్తున్నవారు పారాన్ని డౌన్‌లోడ్ చేసి పరిశీలించి పంపించాలని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ దిలీప్ కుమార్, రెవెన్యూ డిటీ శ్రావణి, సీనియర్ అసిస్టెంట్ నవనీత్ పాల్గొన్నారు.

## జీఎంను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మందమర్రి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

ఏరియా సింగరేణి నూతన జీఎంగా బాధ్యతలు చేపట్టిన రాధాకృష్ణను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం జీఎం కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, మహంత్ అర్జున్ కుమార్, ఒరుగంటి సురేందర్, సాయి పాల్గొన్నారు.

## జిల్లాకు 974 మెట్రిక్ టన్నుల యూరియా

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో రైతుల యూరియా ఇక్కట్లపై ప్రభుత్వం స్పందించింది. 974 మెట్రి క్ టన్నుల ఎరువును రైలు ద్వారా జిల్లాకు పంపించింది. వీటిని లారీల్లో జిల్లాలోని ఆయా పీఏసీఎస్లు, అగ్రోస్, ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణాలకు సరఫరా చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ స్వామి తెలిపారు. పీఏసీఎస్లు, అగ్రోస్ ఏజెన్సీలకు 420 మె.టన్నులు, ప్రైవేట్ షాపులకు 330 మె.టన్నులు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. మిగతా 224 మెట్రిక్ టన్నులు గోదాంలో నిల్వఉంచినట్లు తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి షెడ్యూలు కులాల బాలుర వసతి గృహాన్ని శనివారం మంచిర్యాల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సిహెచ్ దుర్గాప్రసాద్ పరిశీలించారు. విద్యార్థులకు వండుతున్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహంలో కల్పిస్తున్న సౌకర్యాలను కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వసతి గృహంలో విద్యార్థులు, పోషకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ కాలాన్ని వృధా చేయకుండా విద్యా సంబంధిత విషయాలపై దృష్టి పెట్టాలని కోరారు. క్రమశిక్షణతో, నిరంతర పరిశ్రమతో ముందుకు సాగాలని కోరారు. ఇందుకోసం విద్యార్థులు, తల్లిదండ్రులు, వసతి గృహ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి దురలవాట్లు అలవర్చుకోవద్దని సూచించారు.

## లోక్ అదాలత్లో 3,572 కేసులు పరిష్కారం

**మంచిర్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని వివిధ కోర్టు ప్రాంగణాల్లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదా లత్లో 3,572 కేసులు పరిష్కరించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏ.వీరయ్య తెలిపారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని లక్సెట్టిపేట, మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించినట్లు తెలిపారు. 3,100 సైబర్ క్రైమ్, 339 క్రిమినల్, 30 సివిల్, 15 వాహనాల పరిహారం, 43 ప్రీ లిటిగేషన్, 45 ఇతర కేసులు పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నిర్మల, సీనియర్ సివిల్ జడ్జి రామోహన్‌రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జీలు కవిత, నిరోష, కృష్ణతేజ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యంగా పని చేస్తోందని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కొరత తీర్చేందుకు ఇప్పటికే కేంద్ర మంత్రితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చర్చించి అదనపు యూరియాను రాష్ట్రానికి తెప్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక రేక్ లు ఏర్పాటు చేసి మంచిర్యాల జిల్లా రైతులకు యూరియా లోటు లేకుండా చేస్తామన్నారు. కొందరు ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చాలని రైతులను పక్క దారి పట్టించేలా చేస్తున్నారని పరోక్షంగా విపక్షాలపై మండిపడ్డారు. రైతులకు ఎట్టి పరిస్థితిలో అన్యాయం జరుగకుండా చూస్తామన్నారు. అంతేకాకుండా మంచిర్యాల జిల్లా ప్రజల కోసం ఏం పీ వంశీ కృష్ణ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నిలుపుదల కోసం ఎంతోగానో కృషి చేశారన్నారు. తెలంగాణకు యూరియా లోటు రాకుండా చూడాలని కూడా గతంలోనే కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అంతకుముందు పలువురు కార్యకర్తలు మంత్రి దృష్టికి పలు విషయాలను తీసుకెళ్లారు. తెలంగాణ ఉద్యమంలో పని చేసిన వారిని గుర్తించాలని కోరారు. కొందరికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని పేర్కొన్నారు.అనంతరం పలువురు కార్యకర్తల విజ్ఞప్తి మేరకు స్థానిక టీ స్టాల్ లో మంత్రి టీ తాగి వారి సమస్యలను సావధానంగా విన్నారు. ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.






## రాష్ట్రస్థాయిలోనూ సత్తా చాటాలి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

జోనల్ స్థాయి పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరచాలని ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆడే రామేశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో శనివారం నిర్వహించిన జోనల్ స్థాయి స్విమ్మింగ్ ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. అండర్-14, 17 విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల వేదిక ఇంకా ఖరారు కాలేదని, అయినప్పటికీ క్రీడాకారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు రాష్ట్రపాల్ పాల్గొన్నారు.

## ఎల్ఐసీ ఎడ్యుకేషన్ సెమినార్




**మంచిర్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని సాయిచంద్ర ఫంక్షన్ హాల్లో శనివారం ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఎడ్యుకేషన్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏవోఐ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.మంజునాథ్ హాజరై మాట్లాడారు. ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పోరాటాల ఫలితంగానే ఇన్సూరెన్స్ సెక్టార్లో జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తగ్గించిందన్నారు. పలుమార్లు ఐఆర్డీఏ కార్యాలయం, ఢిల్లీలోని జంతర్ మంతర్, అన్ని డివిజన్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టామన్నారు. అనంతరం బ్రాంచ్ నూతన కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐసీ ఏజెంట్లు, ఉద్యోగులు, డెవలప్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తుల అరెస్ట్

**తాండూర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ శనివారం తెలిపారు. తాండూర్ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి వెళ్లి దాడి చేసి పట్టుకోవడం జరిగిందన్నారు. పట్టుకున్న వారి వద్ద నుండి రూ. 1090 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.



# దసరాకి దబిడి దిబిడే..!

నందమూరి బాలకృష్ణ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. 'వీరసింహారెడ్డి' మాస్ హిట్ తర్వాత, బాలయ్య ప్రస్తుతం మూడు సినిమాలపై దృష్టి పెట్టారు. అందులో ఒకటి గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కనున్న కొత్త చిత్రం. ప్రస్తుతం ఈ సినిమా 'NBK 111' అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రీ-ప్రొడక్షన్ స్టేజ్‌లో ఉంది. వెంకట సతీశ్ కిలారు ఈ సినిమాను నిర్మించనున్నారు. ఈ సినిమా గురించి ఇప్పటివరకు వచ్చిన సమాచారం ప్రకారం, ఇది ఎపిక్ యాక్షన్ స్టోరీగా ఉండనుంది. బాలయ్య ఇందులో ఇప్పటివరకు చూడనటువంటి ఒక శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమా దసరా పండగ సందర్భంగా లాంచ్ చేయాలనే ప్లాన్ చేస్తున్నారు. దీనితో పాటు బాలయ్య మరో ప్రాజెక్ట్‌ను కూడా సిద్ధం చేసుకుంటున్నారు. బాలకృష్ణ, దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కాంబినేషన్‌లో కూడా ఓ సినిమా రాబోతున్నట్టు టాలీవుడ్ వర్గాల్లో టాక్. దీనిపైన విజయదశమి సమయానికి అధికారిక సమాచారం వచ్చే అవకాశం ఉంది. బాలయ్య ఈ రెండు సినిమాలను ఒకేసారి షూట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'అఖండ 2'. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది. గతంలో ఈ కాంబినేషన్‌లో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయాలు సాధించాయి. అందుకే ఇప్పుడు 'అఖండ 2' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల విడుదలైన టీజర్‌లో బాలయ్య యాక్షన్, డైలాగ్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా త్రిశూలం సీన్ బాగా వైరల్ అయ్యింది. అయితే కొన్ని VFX సీన్స్ పై విమర్శలు కూడా వచ్చాయి. దీనిని సీరియస్‌గా తీసుకున్న మేకర్స్, ఇప్పుడు విజువల్ ఎఫెక్ట్స్‌పై మరింత శ్రద్ధ వహిస్తున్నారు. అయితే అభిమానులను కొంత నిరాశపరిచే వార్త ఏమిటంటే - అఖండ 2 మళ్ళీ వాయిదా పడింది. ముందుగా ఈ సినిమాను సెప్టెంబర్ 27న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ, రీ-రికార్డింగ్, గ్రాఫిక్స్ వంటి పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇంకా పూర్తి కాకపోవడం వల్ల, ఈ సినిమాను తాత్కాలికంగా వాయిదా వేయాల్సి వచ్చింది. 14 రీల్స్ ప్లస్ సంస్థ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. త్వరలోనే కొత్త విడుదల తేదీని తెలియజేస్తామని చెప్పింది. ముందుగా ఈ సినిమా, పవన్ కళ్యాణ్ "ఓజీ"తో కలిసి దసరా బరిలో దిగుతుందని భావించారు. కానీ ఇప్పుడు 'అఖండ 2' రేస్ నుంచి తప్పుకోవడంతో, బాక్సాఫీస్ పోటీ కొంత తగ్గిం

# దేవకన్యలా ముస్తాబైన ఫరియా..



'జాతి రత్నాలు' బ్యూటీ ఫరియా అబ్దుల్లా నెట్టింట తరచూ కొత్తకొత్త ఫ్యాషన్ లుక్స్ లో దర్శనమిస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా చీరకట్టులో ఫరియా వింటేజ్ లుక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. పాత కాలం నాటి స్టైలింగ్ తో ఫరియా లుక్ అదిరిపోయింది. తన హెయిర్ స్టైల్, ఆభరణాలు కూడా వింటేజ్ లుక్ ని ప్రజెంట్ చేస్తున్నాయి. చీరకట్టులో ఫరియా అందం మరింత హైలైట్ అయ్యింది. ఫరియా నుదిటి పై బిందీ తెలుగు తనం ఉట్టిపడేలా ఎంతో అందంగా కనిపించింది. ఈ ఫొటోషూట్‌లో కేవలం సంప్రదాయ దుస్తులను మాత్రమే కాకుండా, వాటికి ఆధునిక శైలిని జోడించి కొత్త ట్రెండ్ సృష్టించారు. ఫరియా ఇన్‌స్టాలో షేర్ చేసిన ఈ పిక్స్ క్షణాల్లో వైరల్ అయ్యాయి. ఇవి చూసిన నెటిజన్లు వావ్, స్టన్నింగ్, సూపర్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. జాతి రత్నాలు సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయమైన ఫరియా.. తొలి సినిమాతోనే యూత్ లో ఫుల్ ఫాలోయింగ్ తెచ్చుకుంది. ఆ తర్వాత ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు పెద్దగా ఆకట్టుకోలేకపోయినా.. ఫరియా క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. పలు అవార్డు ఈవెంట్స్, టీవీ షోలు, అప్పుడప్పుడు సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉంది. సినిమాలతో పాటు ప్రభాస్, నాగార్జున, చిరంజీవి వంటి స్టార్ హీరోల సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ లో మెరిసింది ఫరియా.



# రెండో పెళ్లికి రెడీ అయిన ఎస్తర్

నటి ఎస్తర్ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కొన్ని ఫోటోలు, క్యాప్షన్లు ఇప్పుడు ఆమె రెండో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలకు దారితీశాయి. ఆమె క్రిస్టియన్ వివాహంలో ధరించే తెల్లని గౌనులో ఉన్న ఫోటోలను షేర్ చేసి, 'త్వరలో ఒక స్పెషల్ అనౌన్స్‌మెంట్ చేస్తాను' అని పేర్కొనడంతో ఈ పుకార్లు మరింత బలపడ్డాయి. ఎస్తర్ తన మొదటి భర్త, సింగర్ నోయెల్ సీన్‌తో విడాకులు తీసుకున్నారు. వారిద్దరూ 2019లో వివాహం చేసుకుని, కొన్ని నెలలకే విడిపోయారు. విడాకుల తర్వాత ఆమె తన వ్యక్తిగత జీవితం, ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి కొన్ని ఇంటర్వ్యూలలో మాట్లాడారు. విడాకుల తర్వాత ఎస్తర్ తన సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించారు. ఆమె 'రెక్కి' వంటి కొన్ని వెబ్ సిరీస్‌లు మరియు సినిమాల్లో బోల్డ్ పాత్రలు పోషించారు. ప్రస్తుతం ఆమె 'అమరావతికి ఆహ్వానం' అనే చిత్రంలో నటిస్తున్నారు. నటిగా, నిర్మాతగా, దర్శకురాలిగా తన ప్రతిభను చాటుకున్న ఎస్తర్, బెంగుళూరులో మహిళలకోసం ప్రత్యేకంగా ఒక సెలూన్‌ను కూడా ప్రారంభించారు. ఎస్తర్ వాలెరీ నోరోన్హా 1992 సెప్టెంబర్ 12న బహ్రెయిన్‌లో జన్మించారు. ఆమె తల్లిదండ్రులు వలేరియన్ నోరోన్హా, జానెట్ నోరోన్హా. ఆమె తల్లి మంగళూరుకు చెందినవారు. ఎస్తర్ మంగళూరులోని సెయింట్ గెరోసా హైస్కూల్‌లో చదివారు. ఆ తర్వాత ముంబైలోని సెయింట్ జేవియర్స్ కాలేజీ, ముంబై యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్, సైకాలజీలో బ్యాచిలర్ డిగ్రీ, పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేశారు. 1000 అబద్ధాలు అనే తెలుగు సినిమాతో ఆమె హీరోయిన్‌గా పరిచయమయ్యారు. ఆ తర్వాత సునీల్‌తో కలిసి నటించిన భీమవరం బుల్లోడు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. నటిగానే కాకుండా, ఆమె 'ది వేకెంట్ హౌస్' అనే సినిమాకు దర్శకత్వం వహించి, కథ, స్క్రీన్ ప్లే, సంగీతం అందించారు. ఈ సినిమాను ఆమె తల్లి జానెట్ నోరోన్హా నిర్మించారు. ఆమె సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో త్వరగానే ఫేడవుట్ అయిపోయింది. సినిమాలు చేసినా చేయకున్నా సోషల్ మీడియా ద్వారా నిత్యం అభిమానులతో టచ్‌లో ఉండటంతో పాటు వరుసపెట్టి ఇంటర్వ్యూలు ఇస్తోంది ఎస్తర్.



# తడి అందాలతో నభా

గ్లామర్ వలకబోయడమే ట్రెండ్ గా పెట్టుకున్న కొంతమంది హీరోయిన్స్ ఎప్పటికప్పుడు అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకునే పనిలో పడ్డారు. అందులో భాగంగానే చాలామంది హీరోలు గ్లామర్ ఫోటోలతో నెటిజన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే. కొంతమంది వ్యక్తిగత విషయాలతో పాపులారిటీ సంపాదించుకుంటే.. మరి కొంతమంది సినిమాల ద్వారా క్రేజ్ పొందుతున్నారు. ఇంకొంతమంది ఇలా గ్లామర్ ఫోటోలతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తన అందాలతో అభిమానులను సైతం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ప్రముఖ బ్యూటీ నభా నటేష్. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకునే ఈమె.. తాజాగా చీరకట్టులో సరికొత్త అందాలతో అందరినీ మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా నభా నటేష్ ను ఈ ఫోజ్ లో చూసేసరికి కుర్రాళ్ళు సైతం తట్టుకోలేకపోతున్నారు. అసలు విషయంలోకి వెళ్తే.. నేవీ బ్లూ కలర్ చీర కట్టుకొని అందాలతో మెస్మరైజ్ చేసింది. బ్లూ కలర్ చీర కట్టుకొని అందుకు తగ్గట్టుగా జువెలరీ ధరించిన ఈమె.. మెడను బోసిగానే ఉంచేసింది. జుట్టును వదిలేసి నీటిలో కదులుతూ ఫోటోలకు ఫోజులిచ్చింది. నభా నటేష్ తాజాగా తడి అందాలతో షేర్ చేసిన ఈ ఫోటోలలో ఆమె నడుము, ఎద అందాలు హైలెట్ గా నిలిచాయి. మొత్తానికి అయితే ఈమె షేర్ చేసిన ఈ తడి అందాల ఫోటోలు ప్రతి ఒక్కర్ని ఆకట్టుకుంటున్నాయని చెప్పవచ్చు. నభా నటేష్ కెరియర్ విషయానికి వస్తే.. 1995 డిసెంబర్ 11న కర్ణాటక రాష్ట్రం చిక్ మంగళూరు జిల్లా శృంగేరిలో జన్మించిన ఈ ముద్దుగుమ్మ.. మంగళూరులో ఇన్ఫర్మేషన్ సైన్స్ లో అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ పూర్తి చేసింది. మోడల్ గా కెరియర్ ను ఆరంభించింది. ఆ తర్వాత 2015లో శివరాజ్ కుమార్ తో కలిసి కన్నడ మూవీ 'వజ్రకాయ' అనే చిత్రం ద్వారా నటిగా ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే బ్లాక్ బాస్టర్ విజయాన్ని అందుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఫెమినా మిస్ ఇండియా బెంగళూరు 2013లో టాప్ టెన్ లో ఒకరిగా కనిపించి అందరిని మెప్పించింది. నభా నటేష్ సినిమాల విషయానికొస్తే.. 2018లో 'నన్ను దోచుకుందువటే' అనే సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది. ఈ సినిమాలో సుధీర్ బాబు హీరోగా నటించారు. 2018లో విడుదలైన ఈ సినిమా పరవాలేదు అనిపించుకుంది. ఆర్.ఎస్.నాయుడు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హిందీలో 'ప్యార్ కి జీత్' పేరుతో డబ్బింగ్ చేశారు. ఈ సినిమా తర్వాత అదుగో అనే చిత్రంలో కూడా నటించింది. కానీ పెద్దగా గుర్తింపు రాలేదు. కానీ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ఆ తర్వాత డిస్కో రాజా, సోలో బ్రతికే సో బెటర్, డార్లింగ్ వంటి చిత్రాలలో నటించింది. ప్రస్తుతం నిఖిల్ తో కలిసి 'స్వయంభు' అనే సినిమాలో నటిస్తోంది. ఇక ఇందులో సంయుక్త మీనన్ కూడా హీరోయిన్గా నటిస్తోంది.

# జాడి వెంకటి మృతదేహం కోసం ఛత్తీస్‌గఢ్‌కు కుటుంబీకులు

■ మృతుల్లో వెంకటిని గుర్తించి కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు
■ గరియాబండ్ ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం ■ రాత్రి 8 గంటలకు మృతదేహాన్ని అప్పగించిన పోలీసులు
■ అజ్ఞాతంలోనే ముగిసిన వెంకటి ప్రాస్థానం ■ 30ఏళ్లుగా మావోయిస్టుల్లోనే జాడి వెంకటి
■ ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి.. ■ చంద్రవెల్లి గ్రామంలో విషాద ఛాయలు
■ అంత్యక్రియల కోసం గ్రామంలో ఏర్పాట్లు ■ అమరవీరుల కమిటీ సభ్యులు, మాజీలు హాజరయ్యే అవకాశాలు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన జాడి వెంకటి అలియాస్ సురేష్ 30 ఏళ్ల విప్లవ ప్రస్థానం గురువారం జరిగిన చత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌తో ముగిసింది. చత్తీ స్ఘడ్ రాష్ట్రంలోని గరియాబంద్ దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ లోని వరంగల్ ప్రాంతానికి చెందిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యులు మోడెం బాలకృష్ణ అలియాస్ భాస్కర్, ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రేమ్‌దాదా అలియాస్ చంద్రన్న లతో పాటు సుకుమా, నారాయణపూర్, కాంకేర్ జిల్లాలకు చెందిన ఏడుగురు మావోయిస్టులతో పాటు తెలంగాణ ప్రాంతంలోని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన జాడి వెంకటి అలియాస్ విమల్ అలియాస్ మంగన్న, అలియాస్ సురేష్ మృతి చెందినట్లు చత్తీస్ ఘడ్ పోలీసులు నిర్ధారించారు. ఎన్‌కౌంటర్ లో మృతి చెందిన జాడి వెంకటి మృతదే హం వద్ద ఎస్ఎల్ఆర్ ఆయుధాన్ని స్వాధీ నం చేసుకోగా అతనిపై చత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలో కలుపుకొని రూ 18 లక్షల నగదు రివార్డు ఉన్నట్లు ప్రకటించారు. జాడి వెంకటి బస్తర్ డివిజన్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నట్లు తెలుస్తుంది.

**తహసీల్ కార్యాలయంలో పనిచేస్తున్న క్రమంలోనే..**

గరియాబంద్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన జాడి వెంకటి 1986 లో చంద్రవెల్లి గ్రామానికి చెందిన ఆవుల బాలమ్మను వివాహం చేసుకున్నారు. 1994లో బెల్లంపల్లి తహసీల్ కార్యాలయంలో సుంకరిగా పనిచేశారు. సింగరేణి ప్రాంతమైన బెల్లంపల్లిలో సి.కా.స కార్యకలాపాలు ఉధృతంగా కొనసాగాయి. బెల్లంపల్లికి స్థానికంగా ఉండే నెన్నెల మండలం ఆవుడం గ్రామంలో టేకు కర్ర వ్యాపారం కొనసాగిస్తుండగా అప్పటి సి.కా.స నక్సలైట్లతో పరిచయం ఏర్పడింది. అప్పటినుంచి బెల్లంపల్లి తహసీల్ కార్యాలయంలో సుంకరిగా పనిచేస్తూ 1997 వరకు సి.కా.స నక్సలైట్లకు కొరియర్‌గా వ్యవహరిం చారు. ఈ క్రమంలో పోలీసుల నుంచి తీవ్ర వేధింపులు ఎదుర్కొవడం, జైల్‌కు వెల్లడం తట్టుకోలేక విడుదలై మళ్లీ అడవి బాట పట్టారు. 1999 తర్వాత తన భార్య ఆవుల బాలమ్మ అలియాస్ జాడి పుష్పను కూడా తనతో పాటే అజ్ఞాతంలోకి తీసుకెళ్లాడు. అప్పటినుంచి జాడి వెంకటి దంపతులు మావోయిస్టు ఉద్యమంలో కొనసాగుతూ దండకారణ్య ప్రాంతంలో పనిచేశారు.

**శోకసంద్రంలో కుటుంబ సభ్యులు...**

జాడి వెంకటి మృతి చెందారన్న చేదువార్త తెలియడంతో చంద్రవెల్లి గ్రామంలోని అతని కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. తల్లిదండ్రులు చనిపోయిన వెంకటి ఇంటి ముఖం చూడలేదని అతని చిన్నమ్మ జాడి రాజమ్మ కన్నీళ్ల పర్యంతమైంది. ఎన్‌కౌంటర్‌లో మరికొంత మంది మావోయిస్టులను గుర్తించే ప్రయత్నాల్లో ఉన్నట్లు నారాయణపూర్ పోలీసులు చెబుతుండడంతో అజ్ఞాతంలో ఉన్న ఆవుల బాలమ్మ అలియాస్ పుష్ప తల్లి మల్లమ్మ, సోద రులు గంగయ్య, శ్రీనివాస్, చెల్లెలు కళాలి రామక్క, రామటెంకి సుజాత తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మావోయిస్టుల్లో పనిచేస్తున్న బాలమ్మ జనజీవన స్రవంతిలో కల వాలని, ప్రాణాలు పోగొట్టుకోవద్దని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



## వెంకటిని మృత దేహాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని గరియాబండ్ అటవీ ప్రాంతంలో ఈనెల 11న జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమైన బెల్లంపల్లి మండలం చంద్రవె ల్లికి గ్రామానికి చెందిన మావోయిస్టు ఒడిశా రాష్ట్ర టెక్నికల్ టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాయకుడు జాడి వెంకటి అలియాస్ బిమల్ మృతదేహాన్ని తీసుకురావడానికి శనివారం బంధువులు వెంకటస్వామి, జనార్దన్, గ్రామస్తుడు దామోదర్ గౌడ్ ఛత్తీస్‌ఢ్‌కు బయల్దేరి వెళ్లారు. అంబులెన్స్‌లో బయల్దేరగా మధ్యాహ్నం 12 గంటలకు గరియాబండ్ ప్రభుత్వాస్పత్రికి చేరుకున్నారు. మృతుల్లో వెంకటిని గుర్తించి కన్నీటి పర్యంతమయ్యారు. అక్కడి జిల్లా ఎస్పీని కలిసి వెంకటి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్తామని చెప్పారు. ఎస్పీ పర్యవేక్షణలో పోస్టుమార్టం ప్రారంభించారు. మృతుడి శరీరంలో 9 బుల్లెట్లు ఉన్నట్లు ప్రాథమికంగా వైద్యులు గుర్తించినట్లు సమాచారం. అయితే వీటిని వెలికితీసి ఇంకేమైన ఉన్నాయా అనే అనుమానంతో పలుమార్లు మృతదేహాన్ని స్కానింగ్ తీసి ఏమి లేవని నిర్ధా రించుకున్నట్లు బంధువులు తెలిపారు. రాత్రి 8 గంటలకు మృతదేహాన్ని అప్పగించడంతో వారు తిరుగుపయనమయ్యారు. ఆదివారం మధ్యాహ్నం చంద్రవెల్లికి చేరుకునే అవకాశం ఉంది. కాగా, అంత్యక్రియల నిర్వహణ కోసం గ్రామంలో తగిన ఏర్పాట్లు చేశారు. అమరవీరుల బంధుమిత్రుల కమిటీ సభ్యులు, మాజీలు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.



### పాఠశాలకు వెళ్లమని మందలించడంతో

# విద్యార్థిని ఆత్మహత్య

**ఎలుకల నివారణ గుళికలు మింగిన కుమార్తె**
**చికిత్సపొందుతూ విద్యార్థిని మృతి**
**బెల్లంపల్లి మండలం అకెనపల్లిలో ఘటన**

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

స్కూలుకు వెళ్లి చదువుకోమని తల్లిదండ్రులు మందలించడంతో ఎలుకల మందు తాగి విద్యార్థిని మృతి చెందిన సంఘటన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎగ్గేవార్ రామాజీ, లక్ష్మి దంపతుల రెండవ కూతురు ఎగ్గేవారు సుప్రియ(14) శనివారం తెల్లవారుజామున ఎలుకల మందు సేవించి వాంతులు చేసుకుంది. అస్వస్థతకు గురైన సుప్రియను తల్లిదండ్రులు హుటాహుటిగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో బెల్లంపల్లి వైద్యులు మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు రిఫర్ చేశారు. చికిత్స పొందుతూ సుప్రియ మృతి చెందింది. కాగా మృతురాలు సుప్రియ ఆకెనపల్లి హైస్కూల్లో 9వ తరగతి చదువుతుంది. అనారోగ్యంతో మూడు రోజులుగా స్కూలుకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంటుంది. స్కూలుకు వెళ్లాలని తల్లిదండ్రులు మందలించడంతో ఈ అఘాయిత్యానికి పాల్పడింది. మృతురాలు సుప్రియ తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాళ్ల గురజాల పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

# నడిరోడ్డుపై గొడ్డలితో యువకుడి వీరంగం

**సారంగాపూర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

సారంగాపూర్ మండల కేంద్రంలో శనివారం ఓ యువకుడు వీరంగం సృష్టించాడు. జామ్ గ్రామానికి చెందిన ఆకుల శివ (19) మద్యం మత్తులో నిర్మల్-స్వర్ణ రహదారిపై గొడ్డలి చేతిలో పట్టుకొని చుట్టూ తిప్పుతూ స్థానికులను భయాందోళనకు గురిచేశాడు. అరగంట వరకు ఈ తతంగం కొనసాగింది. వందల మంది అక్కడికి చేరుకొని యువకుడి చేష్టలు చూస్తూనే ఉన్నారు. ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. స్టేషన్‌కు తరలించి యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. అయితే జామ్ గ్రామానికి చెందిన



కొందరు యువకులు శివతో కలిసి విందు ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం.

## మద్యం మత్తులో పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

**తాండూర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేచిని గ్రామానికి చెందిన రాచకొండ వెంకటేష్ (35) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. మద్యానికి అలవాటు పడి భార్య, పిల్లల బాగోగులు చూసుకోక పోవడంతో భార్య పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్తాపానికి గురైన వెంకటేశ్ మద్యంమత్తులో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# పురుగుల మందు తాగిన వివాహిత

**కడెం, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**



ఓ వివాహిత అనుమానాస్పదంగా పురుగుల మందు తాగి ఆసుపత్రి పాలైన ఘటన కడెం మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మండలంలోని అల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పాలరేగడికి చెందిన అర్కె అనిల్‌కు ఇటీవల మహారాష్ట్రకు చెందిన ప్రియాంకతో వివాహం జరిగింది. శనివారం ప్రియాంక పురుగుల మందు తాగి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు గమనించి ఉట్నూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఆదిలాబాద్ రిమ్స్ తరలించారు. ఆమె ఆత్మహత్య చేసుకునేందుకు తాగిందా, ఏవరై నా బలవంతంగా పురుగుల మందు తాగించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న ఎస్సై సాయికిరణ్ పాలరేగడి గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని.. విచారణ జరుపు తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

### ఆర్మీకి ఎంపిక కానేమోనని

# యువకుడి బలవన్మరణం

**జైపూర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**



ఆర్మీ ఎంపిక కోసం శిక్షణలో రన్నింగ్, లాంగ్‌జంప్‌లో సక్సెస్ కాలేకపోతున్న యువకుడు ఎక్కడ విఫలమవుతానేనని భయంతో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని వేలాల గ్రామానికి చెందిన గోదారి చిన్నమల్లక్క - రాయమల్లు దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక్క కుమార్తె ఉన్నారు. ఇందులో చిన్నకుమారుడు అరవింద్ (19) ఇంటర్ పూర్తి చేసి ఆర్మీ ఎంపిక కోసం కరీంనగర్‌లో శిక్షణ తీసుకుంటున్నాడు. ఆర్మీ పరీక్షలు రాసిన ఈవెంట్‌లో ప్రయత్నిస్తుండగా కాలు బెనికి రన్నింగ్ చేయలేకపోయాడు. శుక్రవారం అరవింద్ స్వగ్రామానికి వచ్చాడు. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లగా మనస్తాపంతో అరవింద్.. గట్టుమల్లన్న గుట్టవైపు వెళ్లి కచ్చిరుబండ వద్ద గడ్డి మందు తాగాడు. తిరిగి గుట్టు కమాన్ రోడ్డులో ఉన్న వారి పొలం వద్దకు వచ్చి నాన్నకు ఫోన్ చేశాడు. గడ్డి మందు తాగిన దాహం వేస్తుందని చెప్పగా ఆయన అక్కడికి చేరుకుని అరవింద్‌ను మంచిర్యాలకు తరలించారు. అక్కడి నుంచి కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రికి పంపించారు. శనివారం చిక్సి పొందుతూ మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. అరవింద్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.. తోటి మిత్రులు, బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు.



# యూరియా కోసం తప్పని తిప్పలు

**బెజ్జూర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** యూరియా కోసం రైతులు బారులు తీరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘానికి శనివారం యూరియా బస్తాలు రావడంతో వివిధ గ్రామానికి చెందిన రైతులు పెద్దమొత్తంలో వచ్చి వరుసలో నిలబడ్డారు. ఒక్కో రైతుకు కేవలం 2నుంచి 3బస్తాలు మాత్రమే ఇస్తుండడంతో రైతులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఎన్నో రోజులుగా యూరియా కోసం గంటలతరబడి వరుసలో నిల్చొన్నా తక్కువ బస్తాలు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కసారిగా సహకార సంఘానికి రైతులు తరలి రావడంతో సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసుల పహారా మధ్య యూరియాను రైతులకు అధికారులు పంపిణీ చేశారు. పది రోజులుగా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని క్యూలైన్‌లో వేచి చూశారు.

**చింతలమానేపల్లి :** చింతలమానేపల్లి మండలంలోని బాలాజీ అనుకోడ రైతు వేదిక వద్ద యూరియా పంపిణీ చేస్తున్నారన్న సమాచారంతో ఉదయం నుండి యూరియా కోసం రైతులు బారులు తీరారు. యూరియా కొరత కారణంగా ఇన్ని రోజులుగా రైతులకు సరిపడా అందకపోవడంతో రైతులు ఉదయం నుండి బారులు తీశారు. అయితే రైతులకు టోకెన్లు కేటాయించి ఒక్కో రైతులకు కేవలం2 బస్తాలు మాత్రమే పంపిణీ చేస్తున్నారని భూమి ఎంత సాగు చేసినమో దానికి సరిపడా యూరియా ఇవ్వటడం లేదని రైతులు ఆందోళన చేశారు. ఒక్కో రైతుకు కేవలం రెండు యూరియా బస్తాలు ఇస్తే ఎన్ని సార్లు యూరియా కోసం తిరుగాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులకు పూర్తి స్థాయిలో యూరియా అందేలా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. యూరియా పంపిణీ కేంద్రం వద్ద ఎస్సై ఇస్లావత్ నరేష్, డిప్యూటి తహసీల్దార్, ఇతర పోలీస్ సిబ్బంది, వ్యవసాయ మండల అధికారి కార్తేషా, ఏఈఓలు నచ్చజెప్పుతూ యూరియా పంపిణీ చేశారు.

**తిర్యాణి :** తిర్యాణి మండలంలో ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం వద్ద శనివారం యూరియా కోసం రైతులు బారులు తీరారు. యూరియా వచ్చిందని సమాచారం తెలుసుకున్న రైతులు ఉదయం నుంచే కార్యాలయం ఎదుట బారులు తీరారు. ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసు పహరా మధ్య యూరియాను పంపిణీ చేశారు. విడతల వారిగా యూరియాను రైతులకు అందిస్తామని ఏఓ వినయ్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ చుంచు శ్రీనివాస్ తెలిపారు.

**దహెగాం:** అరుగాలం శ్రమించే రైతన్నకు యూరియా సకాలంలో లభించక అవస్థలు పడుతున్నారు. శనివారం దహెగాం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయంలో యూరియా పంపిణీ చేస్తున్నరన్న సమాచారంతో పీపీరావు కాలనీ, హత్తిని, దహెగాం, కమ్మర్‌పెల్లి, లగ్గాం, మర్రిపెల్లి, ఐనం తదితర గ్రామాల నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం ఏడు గంటలకే వరసు కట్టారు. వృద్దులు, చంటి పాపల తల్లులు, మహిళ రైతులు యూరియా కోసం బారులు తీరారు. రైతులు పెద్ద ఎత్తున తరలిరావడంతో పోలీసు బందోబస్తు మధ్య యూరియా బస్తాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐ కుమారస్వామి, ఏవో రామకృష్ణ, పీఏసీఎస్ సీఈఓ బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

**పెంచికల్‌పేట :** పెంచికల్‌పేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శనివారం రైతులు పెద్ద ఎత్తున బారులు తీరారు. యూరియా లోడ్ వస్తుందని అధికారులు ముందుగానే తెలుపడంతో ఉదయం ఏడు గంటల వరకే బారీ సంఖ్యలో రైతులు అక్కడికి చేరుకున్నారు. సమయం 11:30 అయిన వ్యవసాయాధికారి మనీషా అక్కడికి రాకపోవడంతో ఎండలోనే రైతులు నిరీక్షించాల్సి వచ్చింది. ఎస్సై అనిల్‌కుమార్ సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులకు సర్ధిచెప్పి క్యూలైన్‌లో నిలుచొబెట్టారు. వ్యవసాయాధికారి అక్కడికి రాగానే రైతులు వాగ్వాదానికి దిగారు. సమయ పాలన పాటించడంలేదని సరిపడ యూరియా రైతులకు అందడంలేదని అమెను ప్రశ్నించారు. ఉయదం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్ లో నిలుచున్న కొంతమంది రైతులకే యూరియా బస్తాలు అందగా సరిపడ యూరియా లేకపోవడంతో చాలా మంది రైతులు వెనుదిరిగి పోవాల్సిన పరిస్థితి నెలకొంది.

**సిర్పూరు(టి) :** సిర్పూరు(టి) సహాకార బ్యాంకు వద్ద శనివారం వ్యవసాయాశాఖ అధికారి గిరిష్ కుమార్ ఆధ్వర్యంలో రైతులందరికి యూరియాను శనివారం పంపిణీ చేశారు. దీంతో రైతులు రావటంతో రద్దీ ఏర్పడింది. మధ్యాహ్నాం కావటంతో వారికి సహాయంి మాజీ ఎమ్మెల్యే కోనప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కోనప్ప వర్గీయులు సయ్యద్ కీజర్ హుస్సేన్, మాజీ ఎంపీటీసీ దుర్గం విక్రం, ఉప సర్పంచి తంగెడిపల్లి సంతోష్, వార్డు సభ్యుడు ఇఫత్ హుస్సెన్, ఉప సర్పంచి తోట మహేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతీ రోజు రైతులు ఉదయం నుంచి మధ్యాహ్నాం వరకు యూరియా కోసం ఎదురుచూసి చివరికి దొరకకపోవడంతో నిరాశతో వెళుతున్నారు.

## మద్యానికి బానిసై యువకుడి బలవన్మరణం

**భీమిని, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**



మద్యానికి బానిసై యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని రాంపూర్‌కు చెందిన ఏగోళం సాగర్‌గౌడ్ (25) గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. తనకు పెళ్లి చేయమని తల్లితో తరచూ గొడవపడేవాడు. తాగుడు మానేస్తే పెళ్లి చేస్తానని తల్లి చెబుతుండేది. ఈక్రమంలో శుక్ర వారం సాయంత్రం సాగర్ గౌడ్ పురుగుల మందు తాగాడు. గమనించిన తల్లి, బంధువులు ప్రైవేటు వాహనంలో అతన్ని బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంలో చేర్పించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. మృతుడి తండ్రి చిన్నతనంలో చనిపోయాడు. తల్లి భాగ్య ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

**మంచిర్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**



నస్పూర్ సీతారాంపల్లి రోడ్ శ్రీ రాజరాజేశ్వర టౌన్‌షిప్‌నకు చెందిన తోట రాజయ్య(56) సింగరేణి రిటైర్డ్ కార్మికుడి మృతదేహం గోదావరి నదిలో లభ్యమైనట్లు ఎస్సై జితేందర్ సింగ్ తెలిపారు.తోట రాజయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతున్నాడు. ఈనెల 11న పిజియోథెరపీకి వెళ్లి వస్తానని ఇంటి నుంచి వెళ్లి సాయంత్రం వరకు రాలేదు. అతని అదృశ్యంపై కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్ గోదావరి నదిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైందన్న సమాచారాన్ని కుటుంబ సభ్యులకు చేరవేశాం. మృతదేహం రాజయ్యదిగా నిర్ధారిం చారు. మృతుడి కుమారుడు రంజిత్ ఫిర్యాదుతో శనివారం కేసు దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రకృతి వైపరీత్యాలకు కుదేలవుతున్న రైతు

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** ఆరుగాలం శ్రమించే రైతున్నకు ఏటేటా కష్టాలు తప్పడం లేదు. ప్రకృతి వైపరీత్యాలకు అన్నదాతలు విలవిలలాడుతున్నారు. అతివృష్టి, అనావృష్టితో ఏటా ఏదో ఒక రూపంతో జిల్లా రైతాంగం అతలాకుతలమవుతోంది. ఏటేటా పంట సాగు ఖర్చులు పెరుగుతున్నప్పటికీ గిట్టుబాటు ధర లభించక పోవడంతో రైతాంగం తీవ్రంగా నష్ట పోవాల్సి వస్తుంది. దీంతో రైతులు అప్పుల పాలవుతున్నారు. ఈ ఏడాది వానాకాలం సీజన్ ప్రారంభంలో విత్తనాలు విత్తిన రైతన్నలు పంటల దిగుబడిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈసారైన పంటలు ఆశించిన స్థాయిలో పండు తాయని బావించిన రైతాంగానికి తీవ్ర నిరాశే ఎదురైం ది. ఎకదాటిగా వర్షాలు కురుస్తునే ఉండడంతో వేసిన పంటలు ఎదుగుదల లేక రైతన్నలు దిగాలు చెందు తున్నారు. జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా సుమారు పదివేల ఎకరాలలో పత్తి పంటకు నష్టం వాటిల్లింది. జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 4,45,04 9 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతున్నా యి. ఇందులో పత్తి 3,35,363 ఎకరాలు, వరి పంట 56,861 ఎకరాలు, కంది పంట 30,430 సాగవుతుంది. మొక్కజొన్న, జొన్న, పెసర, మిను ములు, సోయబీన్, మిరప, వేరు శెనగ, ఆముదాలు, నువ్వులు 22,395 ఎకరాలలో పంటలను రైతులు సాగు చేస్తున్నారు. జిల్లాలో ప్రతి ఏటా రైతులు పత్తిపంట వైపే మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది ఆధిక వర్షాల కారణంగా పత్తిపంట సాగు చేస్తున్న రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. జిల్లాలో పెద్ద ఎత్తున పత్తి పంటను సాగు చేసిన రైతులను భారీ వర్షాలు తీవ్రంగా నష్టానికి గురి చేశాయి. జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలకు పదివేల ఎకరాలలో పత్తి పంటకు నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనాలు వేశారు. కొన్ని మండలాలలో ఎకదాటిగా కురిసిన వర్షాలకు పంటలు నీట మునిగాయి. నది పరివాహక ప్రాంతాలలోని పంట చేలలో ఇసుక మేటలు వేశాయి. వర్షాలతో పంటచేలలో నీరు నిలువ ఉండడంతో మొక్కలు కుళ్లిపోయి పంట ఎదుగుదల నిలిచిపోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పత్తిపంట సాగుచే స్తున్న రైతాంగానికి కలుపు తీయడానికి కూడా వీలు లేకుండా పోయింది. దీంతో ఏపుగా పెరిగిన కలుపుతో పంట ఎదుగుదల తగ్గిందని రైతులు వాపోతున్నారు. జిల్లాలో కురిసిన భారీ వర్షాలతో పాటు ఎగువన మహారాష్ట్రలో కురిసిన వర్షాలకు పెనుగంగా, ప్రాణ హిత, పెద్దవాగులకు వరద పోటెత్తడంతో ఉగ్రరూపం దాల్చి అతలాకుతలం చేశాయి. జిల్లాలోని పెనుగంగా, ప్రాణహిత,పెద్దవాగు సరిహద్దు పరివాహక మండలాలైన కౌటాల. చింతలమానేపలి, బెజ్జూర్, పెంచికలపేట్, దహెగాంలలో వేల ఎకారాలలో పంట నష్టం వాటిల్లింది. వరదల కారణంగా పంట పొలాలు వరద నీటిలో మునిగి పోయాయి. ప్రాణహిత పరివా హక మండలాల్లో తీవ్ర పంట నష్టం జరుగుతోంది. దీంతో రైతులు నష్టాల పాలవుతున్నారు. నాలుగైదేళ్లుగా పంటలు నష్టపోయిన వారికి పరిహారం రాలేదని రైతులు వాపోతున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఆర్అండ్‌బి సీఈ

**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**



ఆర్అండ్‌బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి శనివారం ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబును మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలోడి, సల్లుపల్లి మధ్య ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని సీఈని కోరారు. దీంతో కౌటాల, చింతలమానెపల్లి, బెజ్జూరు మండలాలకు పూర్తిగా డబుల్ రోడ్డు సౌకర్యం కల్పించినట్లవుతుందని పేర్కొన్నారు. కేంద్రం నుంచి పీఆర్ఎస్ఐఎం నిధుల మంజూరుకు కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఒప్పిస్తానని తెలిపారు. వెంటనే సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు పంపించాలని కోరారు. స్పందించిన సీఈ పనుల వేగవంతం చేయడానికి ఆదేశాలిస్తామని హామీ ఇచ్చారు.




## కాంగ్రెస్‌లో పలువురి చేరిక

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** సిర్పూర్ నియోజకవర్గంలో, పాతట్లగూడ గ్రామానికి చెందిన దేవాజీ బొట్టుపల్లి, రాజేందర్, పాండు, కాపీడే రాజు, చౌదరి శ్యామ్ రావు మరియు 40 మంది యువకులు ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధికి దండే విఠల్ నాయకత్వాన్ని బలపరుస్తూ, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్సీ సూచించారు. ఐక్యమత్యంతో పనిచేస్తేనే పార్టీ, గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

## రోడ్డు పనుల్లో నాణ్యత లోపం

**కెరమెరి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)** ఏజెన్సీ ప్రాంతాల్లో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తోందని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ తెలిపారు. డీఆర్డీవో, అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కు కావడమే కారణమని ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో జిల్లా సలహాదారు కనక ప్రభాకర్, నాయకులు పురుషోత్తం, జ్యోతిరాంతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో కొన్నిచోట్ల రోడ్లు నిర్మించకున్నా నిర్మించినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయని తెలిపారు. అక్రమాలపై కలెక్టర్ వెంటనే విచారణ చేపట్టి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోకుంటే తుడుందెబ్బ ఆ ధ్వర్యంలో నిరసనలు చేపడతామని పేర్కొన్నారు. ఈ విషయమై డీఆర్డీవో దత్తారాంను సంప్రదించగా.. రోడ్లు మంజూరు చేసే అధికారం తనకు లేదని, కాంట్రాక్టర్లతో కుమ్మక్కయే అవసరం అంతకన్నా లేదని వివరించారు.






## స్టేషన్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం

### రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ్

### కాగజ్‌నగర్‌లో సదుపాయాలపై ఆరా

**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ్ పేర్కొన్నారు. శనివారం ప్రత్యేక రైలులో కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌కు వచ్చిన ఆయనకు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు స్వాగతం పలికారు. అనంతరం వారు స్టేషన్‌లోని సౌకర్యాలు పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. ఈనెల 18న సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు (20102) కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ కల్పించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే స్టేషన్‌లో వసతుల పరిశీలనకు వచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం స్టేషన్ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలని జీఎంకు ఎమ్మెల్యే హరీష్ బాబు వినతిపత్రం అందజేశారు. స్టేషన్‌లోని మూడో ప్లాట్‌ఫాంపై కనీస వసతులు కల్పించాలని, షెడ్లు నిర్మించాలని, టికెట్ వెండింగ్ మిషన్ లేదా టికెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. మూడు ఫ్లాట్‌ఫాంలకు లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ప్రయాణికులకు అనుగుణంగా వెడల్పు చేయాలని విజ్ఞప్తి చేశారు. అయ్యప్ప భక్తుల కోసం కేరళ ఎక్స్‌ప్రెస్ రైలును కా గజనగర్‌లో నిలుపాలని, చర్లపల్లి నుంచి వయా కాగజనగర్ మీదుగా హౌరాకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని, పాటలీపుత్ర, గోరఖ్పూర్, అమృతా భారత్ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని విన్నవించారు. ఇందుకు జీఎం సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా జీఎంను ఎమ్మెల్యేతో పాటు రైల్వే యాత్రి సేవా సమితి, రైల్వే ఉద్యోగుల సంఘం, బీజేపీ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సన్మానించారు. కాగజ్‌నగర్ రైల్వే క్వార్టర్‌లో నివాసముంటున్న ఉద్యోగుల కుటుంబాలకు చెందిన మహిళలు జీఎంకు సమస్యలు వివరించారు. క్వార్టర్లు శిథిలావస్థకు చేరుకుని వానాకాలంలో ఉరుస్తున్నాయని, ఇళ్లలోకి నీరు చేరుతోందని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ ఫోన్లో మాట్లాడారు. సమస్య పరిష్కరించాలని సూచించారు. జీఎం వెంట డీఆర్ఎం గోపాలకృష్ణన్, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ శర్మ సీనియర్ డీఎం కోఆర్డినేటర్ డీఎస్ రామారావు, సికింద్రాబాద్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ నవీన్ కుమార్, డీవోఎం సురేశ్, డీసీఎం సఫాలీ, ఆర్పీఎఫ్ ఎస్సై ప్రాచీదేవి, ఏఎస్సై ఆర్ దాసు, జీఆర్పీలు సురేశ్, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.



# మహిళల రక్షణే లక్ష్యంగా షీ టీమ్స్

- ఆగస్టు వరకు అందిన ఫిర్యాదులు 114
- హాట్ స్పాట్‌లను ఎల్లప్పుడు సందర్శించాలి...
- బాధితులకు మేమున్నామనే మనో ధైర్యం కల్పించాలి
- మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్



**మంచిర్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

షీ టీమ్స్ మహిళ రక్షణే లక్ష్యంగా.. బాధిత మహిళలకు అండగా, అందుబాటులో ఉంటుందనే భరోసా కల్పించాలని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. శనివారం డీసీపీ కార్యాలయంలో షీ టీమ్, మహిళా పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఈ ఏడాది జిల్లాలో ఆగస్టు నెలాఖరు షీ టీమ్స్‌కు 114 ఫిర్యాదులు అందాయని, ఇందులో 18 మందిపై క్రిమినల్ కేసులు, ఏడుగురిపై పెట్టి కేసులు నమోదు చేసి 89 మందికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి వార్నింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అంతే కాకుండా వివిధ సందర్భాలలో 81 మంది పోకిరీలను షీ టీం పోలీసులు పట్టుకున్నామన్నారు.

**హాట్ స్పాట్స్ ను సందర్శించాలి...**

జిల్లాలో ఇది వరకే గుర్తించిన హాట్ స్పాట్స్‌ను షీ టీమ్స్ ప్రతీ రోజు సందర్శించాలని డీసీపీ భాస్కర్ సూచించారు. ఈవ్ టీజర్‌లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకునేలా ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని, పాఠశాలలు, కాలేజీలతో పాటు జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. హాస్టల్స్, ఉమెన్ వర్కింగ్ హాస్టల్స్ లను సందర్శించి అక్కడ తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. హాస్టళ్ల వద్ద సెక్యూరిటీ గార్డ్, ఒక మహిళ ఇన్చార్జి తప్పని సరిగా ఉండాలనీ, అక్కడ పని చేసే వారి పూర్తి వివరాలు షీ టీం పోలీసులకు తెలిసి ఉండాలన్నారు.

**మేమున్నామనే మనో ధైర్యం కల్పించాలి...**

భరోసా కేంద్రాలలో బాధిత మహిళ, బాలికలకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు మీకు మేమున్నామనే మనోధైర్యాన్ని కల్పించాలని డీసీపీ భాస్కర్ కోరారు. భరోసా సెంటర్ లో లీగల్ అడ్వయిజర్, కౌన్సిలర్, మెడికల్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, లైంగిక వేధింపులకు గురైన మహిళలు, బాలికలకు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్‌లో నమోదైనప్పటి నుంచి బాధితులకు సపోర్టుగా వారి మానసిక పరిస్థితి, విద్యా పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ వారికి భరోసా కల్పించాలన్నారు.

**అశ్లీల వీడియోలు అప్ లోడ్ చేస్తే చర్యలు...**

పిల్లల అశ్లీల వీడియోలు, అత్యాచారం, సామూహిక అత్యాచారం వీడియోలు అప్‌లోడ్ చేయడం, షేర్ చేయడం, డౌన్‌లోడ్ చేయవద్దని, అలా చేస్తే ఐటీ యాక్ట్ లోని సెక్షన్ 67బీ కింద కేసు నమోదు చేస్తామని డీసీపీ భాస్కర్ హెచ్చరించారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం పిల్లలకు సంబంధించి అశ్లీల వీడియోలను స్టోర్ చేయడం, కలిగి ఉండటం కూడా నరమేనని, ఈ చట్టాల ప్రకారం నేరం రుజువైతే జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండు కలిపి విధించే అవకాశం ఉంటుందన్నారు. చిన్నారులకు సంబంధించి రేప్, సామూహిక అత్యాచారాల వీడియోలు ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేయడం, డౌన్‌లోడ్ చేయడం, గూగుల్ డ్రైవ్‌లో స్టోర్ చేస్తే, వెంటనే మెయిల్ ఐడీ, ఐపీ అడ్రస్ గుర్తించేలా నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ ప్లాయిటెడ్ చిల్డ్రన్(ఎన్‌సీమెక్) వద్ద వ్యవస్థ ఉందని, ఇది డార్క్, డీప్ వెబ్ తో పాటు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌పై సైబర్ పెట్రోలింగ్ చేస్తుందన్నారు.

**అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..**

మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీపీ భాస్కర్ సూచించారు. బెదిరింపులకు భయపడవద్దని, సమాజంలో మహిళలు, బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీంని సంప్రదించి ఫిర్యాదు చేస్తే సమస్యను పరిష్కరిస్తామన్నారు. షి టీం వాట్సాప్ (6303923700) లేదా మంచిర్యాల షి టీం (8712659385) లేదా 100 నెంబర్‌కు నిర్భయంగా ఫిర్యాదు చేయాలన్నారు. సమావేశంలో మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల జోన్ షీటీం ఇన్చార్జి, ఎస్సై ఉషారాణి, హైమ, భరోసా సెంటర్, షీటీం సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తిమీర తింటే ఇన్ని ప్రయోజనాలా..!







**(ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్)**

ఆకుకూరల్లో కొత్తి మీరకు ఉన్న ప్రత్యేకత మరి దేనికీ ఉండదు. కొత్తిమీర లేకుండా వంటలుండవు. కొత్తిమీర వేస్తేనే ఏ కూరకైనా టేస్టువస్తుంది. దాని సువాసన తగిలితే చాలు కడుపులో ఆకలి బయలుదేరుతుంది. అలాంటి కొతిమీరను వాడినందున అనేకప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. అదే సమయంలో కొందరు మాత్రం కొత్తిమీరకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. ధనియాల నుంచి వచ్చే కొత్తిమీర అయ్యే సమస్యని పోగొడుతుందని, కొత్తిమీర మంచిగా అరుగుదలకు కారణమై జీర్ణ వ్యవస్థపై ప్రభావంచూపుతుందని వైద్యులు చెబుతున్నారు.

మన భారతీయ వంటకాల్లో ఎంతో విశిష్టతను చాటుకుంది. రుచి కూడా అదిరిపోతుంది. అంతే కాదు దాని వాసన ముక్కుపుటాలకు సోకితే చాలు ఆకలి మరింత పెరుగుతుంది.

### నేత్ర వ్యాధులు..

కొత్తిమీర రసాన్ని చనుపాలతో కలిపి కళ్లలో వేస్తే నేత్రరోగాలు నయం అవుతాయంటారు. లేకపోతే కొత్తిమీరను వెచ్చచేసి కళ్ళకి వేసి కట్టినా సమస్య తీరుతుందని చెబుతారు. కొత్తిమీర కషాయంలో పంచదార కలిపి పుచ్చుకుంటే బాగా ఆకలి అవుతుందని అంటారు.

పురాతనకాలంలో కొన్ని తెగలవారు ప్రసవించే స్త్రీ దగ్గర ఈ కొత్తిమీర ఉంచితే వారు తొందరగా ప్రసవిస్తారు అని ఒక నమ్మకం ఉండేది. ప్రసవించిన వెంటనే అక్కడ నుంచి కొత్తిమీర తీసివేస్తారట. నోరు పూసి ఉన్నప్పుడు కొత్తిమీర రసంతో పుక్కిలిస్తే అద్భుతంగా పనిచేస్తుందని కూడా వైద్యులు చెబుతున్నారు.

### అజీర్ణం మటు మాయం..

కొత్తిమీరను కషాయంగా చేసి పాలు మరియు పంచదార కలిపి ఇస్తే నెత్తురు పడే మూలశంక వంటి రోగాలు కూడా మాయమవుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అజీర్ణ విరేచనాలు, కడుపులో మంట తగ్గడం , గ్యాస్ సమస్య, అజీర్ణం వంటి సమస్యలకు మంచి ఔషధంగా పనిచేస్తుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కొత్తిమీర శరీరంలో మూడు దోషాల పైన పనిచేస్తుందని, దాహం ఎక్కువ

### కొత్తి మీర పచ్చడితో...

కొత్తిమీరతో కూర వండుకుని తినటం మరియు దీనిని కూరల్లో వాడటం వలన మూత్ర విసర్జన సులువుగా జరుగుతుందని వైద్యులు చెబుతారు. దీనిని తరచుగా తీసుకోవడం వలన మెదడులో వేడిని కూడా తగ్గిస్తుందని అంటారు. కొత్తిమీర ఆకు ఆవునేయ్యితో వేయించి కొంచం కనురెప్పలు మూసుకొని కనులపై వేసి కట్టిన నేత్రసమస్యలు నివారణకు ఎంతో ఉపయోగపడుతుందని అంటారు. కొత్తిమీర కారం చేసుకుని తినొచ్చు.

కొత్తిమీర ఆకులని, పచ్చిమిరపకాయలనితొక్కి తగినంత ఉప్పువేసి అందులో నిమ్మకాయ రసం చేర్చి చేసిన పచ్చడి చాలా రుచిగా ఉం టుంది. దీనిని తీసుకోవడం వలన శరీరంలో పైత్యం తగ్గుతుంది.

అయితే గ్రహణ రోగం తో భాధపడేవారు ఈ కొత్తిమీరని ఎట్టి పరిస్థితుల్లో వాడరాదని కూడా ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

# పెన్‌గంగ భవన్‌కు కలెక్టరేట్..?

- కలెక్టరేట్ మరో చోటుకు తరలింపు?
- ఆర్డీవో, అర్బన్ తహసీల్దార్ కార్యాలయాలు కూడా
- భవనాల వెతుకులాటలో అధికారులు..







(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

నిజాం కాలంలో నిర్మించి సుమారు ఏడున్నర దశాబ్దాల పాటు జిల్లా పాలనకు వేదికైన కలెక్టరేట్ భవనం ఇక చరిత్రకు సాక్ష్యంగా నిలిచిపోనున్నట్లు తెలుస్తోంది. శిథిలావస్థకు చేరిన ఈ భవనంలోని ఏ సెక్షన్ బ్లాక్ బాల్కనీ గురువారం కుప్ప కూలిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారులతో పాటు ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. భవనాన్ని ఆర్అండ్‌బీ శాఖ సీఈ రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కార్యాలయ ముందరి భాగం పటిష్టంగానే ఉన్నట్లుగా భావించినా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తరలించడమే ఉత్తమమని కలెక్టర్‌కు నివేదిక ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇంజినీరింగ్ అధికారుల బృందం సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం కూడా తరలింపే ఉత్తమమని భావిస్తున్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాలతో కలెక్టరేట్‌లోని ఆయా విభాగాల అధికారులు నిర్వహణకు అనువైన భవనాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. శనివారం కొన్నింటిని పరిశీలించి ఫైనల్ కూడా చేశారు. అయితే కలెక్టరేట్ తరలింపుపై మాత్రం రేపటి వరకు స్పష్టత వచ్చే అవకాశమున్నట్లు తెలుంస్తోంది.. జిల్లా పాలనకు కేంద్రబిందువైన కలెక్టరేట్‌ను తాత్కాలికంగా పక్కనే ఉన్న ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పెన్‌గంగ భవన్‌కు మార్చాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అధునాతన వసతులతో కూడిన ఈ భవనం ఇటీవలే నిర్మించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ చాంబర్లతో పాటు అన్ని సెక్షన్ల నిర్వహణకు అనుకూలంగా ఉండనున్నట్లుగా భావిస్తున్నారు. పైగా ప్రస్తుత కలెక్టరేట్ ఆనుకునే ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు సైతం అందుబాటులో ఉండనుంది. కలెక్టర్ నిర్ణయం మేరకు కార్యాలయ తరలింపు సోమవారం వరకు స్పష్టత వచ్చే అవకాశముంది. కలెక్టరేట్‌లో కూలిన శిథిలాల తొలగింపు పూర్తి కానందున ప్రజల భద్రత దృష్ట్యా ప్ర వేశ, బయటికి వెళ్లే మార్గాలను మార్చినట్లు కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. అధికారిక కార్యక్రమాల కోసం సీపీవో, డీసీవో కార్యాలయం, కలెక్టర్ సమావేశ మందిరం, ఎస్‌బీఐ వైపు నుంచి ట్రెజరీ కార్యాలయానికి ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. వెనుక వైపు నుంచి ఉన్న ర్యాంపు ద్వారా డీపీఆర్వో కార్యాలయం, ఆధార్ కేంద్రానికి అనుమతించనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజలు పోర్టికో/మెయిన్ డోర్ ద్వారా కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోకి ప్రవేశించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# అంగన్వాడీల సంక్షేమం పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం



**అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణకుమారి**

ఆదిలాబాద్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)

పేద వర్గాల్లోని పోషకాహార లోపాన్ని తొలగించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో అహర్నిశలు పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల సంక్షేమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణకుమారి అన్నారు. శనివారం ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా 4వ మహాసభలను పట్టణంలోని యాదవ సంఘ భవనంలో నిర్వహించారు. సంఘం ఆద్వర్యంలో చేపట్టిన పోరాటాలు, సాధించుకున్న హక్కులు, భవిశ్యత్ ఉద్యమ కార్యచరణపై చర్చించి తీర్మాణాలు చేశారు. కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేని మారుమూల గ్రామాలకు, వానా కాలంలో వాగులు దాటుకుంటూ చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, కిషోరబాలికలకు క్రమం తప్పకుండా పోషకాహారం అందిస్తున్న ఘనత అంగన్వాడీ టీచర్లు, హెల్పర్‌లది అని అన్నారు. చిన్నారులను బడికి తీసుకొస్తూ బలవర్ధకమైన ఆహారం అందిస్తూ ప్రీ ప్రైమరి బోధన చేస్తున్న అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు అశ్రద్ధ వహిస్తున్నాయన్నారు. యేళ్లుగా పోరాడిన ఫలితంగా ఈ మాత్రమైనా వేతనాలు వస్తున్నాయన్నారు. సంఘటిత పోరాటాల ద్వారా కనీస వేతనం, ఉద్యోగ భద్రత సాదించుకుందామని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకళా, సరస్వతి, వనమాల, కన్యాకుమారి, చాయ, రాధ, ఏఐటీయూసి నాయకులు దేవేందర్, గాజంగుల రాజు, కేశవ్ పాల్గొన్నారు.



## 22 నుంచి బ్రహ్మోత్సవాలు

సిర్పూర్ (టి), సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)


మండల కేంద్రంలోని డౌనల్ ప్రాంతంలోగల శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 22నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు గంగు సత్యనారాయణ తెలిపారు. ఈనెల 22న పల్లకీసేవ, 23న కల్పవృక్ష వాహన సేవ, 24 సూర్యప్రభ వాహన సేవ, 25న హంస వా హన సేవ, 26 శేష వాహన సేవ, 27న హనుమంత వాహన సేవ, 28న అశ్వ వాహన సేవ, 29న గజ వాహన సేవ, 30న సింహ వాహన సేవ, అక్టోబర్ 1న గరుడ వాహన సేవ, 2న ద సరా రోజు రథోత్సవం, శ్రీనివాస్ కల్యాణ మ హెూత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రోజూ రాత్రి 7.30 నుంచి వాహన సేవ ప్రారంభమవుతుందని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## దేశీదారు స్వాధీనం

తాంసి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)

మహారాష్ట్ర నుంచి అక్రమంగా దేశీదారును తీసుకువచ్చి ఆయా గ్రామాల్లో విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి నట్లు ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు. రూ.10 వేల విలువ గల 195 బాటిళ్లను స్వాధీనం చేసు కున్నట్లు పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో ఈ వివరాలు వెల్లడించారు. పట్టుబడిన వారిలో తాంసి మండలం కప్పర్లకు చెందిన కొత్తూరి అఖిల్, దర్శనాల అభిలాష్, ఆదిలాబాద్‌లోని ఖుర్షిద్‌నగర్‌కు చెందిన అకంవార్ భజరంగ్ ఉన్నట్లు వివరించారు. బైక్‌పై మద్యాన్ని రవాణా చేస్తూ పట్టుబడ్డారని పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డితో కంది శ్రీనివాస్ భేటీ



ఆదిలాబాద్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)

సీఎం రేవంత్ రెడ్డితో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి శనివారం భేటీ అయ్యారు. జూబ్లిహిల్స్‌లోని సీఎం నివాసంలో కలిసిన కంది శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ సమ స్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆదిలాబాద్ అభివృద్ధిపై తనకు ప్రత్యేక విజన్ ఉందని, సాగు నీరు, తాగునీరు, విద్య,వైద్యపరంగా అన్నిరంగాల్లో ఆదిలాబాద్‌ను ముందుకు తీసుకెళ్ళే విజన్ డాక్యుమెంట్ త్వరలో ప్రకటి స్తామని సీఎం ఈ సందర్భంగా చెప్పారన్నారు. స్థానిక ఎన్నికల్లో మంచి విజయాలు సాధించాలని,ఆదిలాబాద్ జిల్లా పరిషత్ గెలవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కందిని ఆదేశించారు. సిసిఐతో పాటు స్థానిక అంశాలపై వినతులు సమర్పించగా, సానుకూలంగా స్పందించారు. త్వరలో తాను ఆదిలాబాద్ జిల్లా పర్యట నకు వస్తానని సీఎం చెప్పినట్లు కంది శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## ఏక్ పేడ్.. మా కే నామ్..

### మహాగాం పీఎస్‌లో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటే కార్యక్రమం

ముథోల్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)

మండలంలోని మహాగం గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఏక్ ఫెడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక విద్యార్థి అమ్మ పేరు మీద ఒక మొక్క నాటలని జిల్లా విద్యాశాఖ ఆదేశాల ప్రకారం విద్యార్థులు తల్లితో ఒక మొక్కను నాటే ఫొటోను ecoclubs.education.gov.in పోర్టల్‌లో అప్లోడ్ చేస్తే ఆ విద్యార్థి పేరు మీద సర్టిఫికెట్ జనరేట్ అవుతుంది. మహగం పాఠశాలలో దాదాపు ముప్పైపై చిలుకు విద్యార్థులు వారి తల్లుల సహాయంతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్రి ఎంప్లాయిస్ నూతన కార్యవర్గం ఎన్నిక

మంచిర్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)

అగ్రీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారంఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీధర్,ప్రధాన కార్యదర్శిగా డి.రాజలింగం, ఉపాధ్యక్షులుగా శ్రావణ్ రెడ్డి, శ్రీనివాస్, రవి, జనార్ధన్, కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కే.శ్రీధర్,జాయింట్ సెక్రటరీగా సుధాకర్, ప్రదీప్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా దేవిదాస్,కే ప్రవీణ్, ట్రెజరర్‌గా రాజు, రవి, మీడియా కన్వీనర్‌గా వేణుగోపాల్, సెక్రెటరీలుగా రమేష్, రాజిరెడ్డి, లక్ష్మణ్, తిరుపతి, సాయి తేజ, వేణుగోపాల్, అశోక్, అనుపు రెడ్డి, రంజిత్, గౌరవ సలహాదారులుగా తిరుపతి, రామన్న, గంగయ్య, సంజీవ్, శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా స్వామి, సదానందంలను ఎన్నుకున్నారు.









# రాజీ మార్గంతోనే సత్వర న్యాయం

- లోక్ అదాలత్‌లు సమర్థవంతమైన మార్గం
- హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి, సుజన కళాసికం
- మధ్యవర్తిత్వంతో సమస్యలకు శాశ్వత పరిష్కారం
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

కోర్టు కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెంచనర్ల భవనంలో జరిగిన మూడవ జాతీయ లోక్ అదాలత్ సేవల, కమ్యూనిటీ మీడియేషన్ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయ మూర్తి మాట్లాడుతూ, కోర్టు కేసుల్లో రాజీ మార్గాల ద్వారా ఇరు వర్గాలకూ న్యాయం చేకూరుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు కక్షిదారులు ప్రశాంతంగా జీవించవచ్చని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి సుజన కళాసికం మాట్లాడుతూ, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు లోక్ అదాలత్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తోంది. వరకట్నం, గృహహింస, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు వంటి కేసులు తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చు అని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి మాట్లాడుతూ, న్యాయవాదులు ప్రజలకు లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించి, వారిని కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రిమినల్, సివిల్ కేసులు, భూ వివాదాలు, కుటుంబతగాదాలు, ఆస్తి గొడవలు తదితర కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ సేవలు కోర్టులపై భారాన్ని తగ్గించడమే కాకుండా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిష్కారం చూపుతున్నాయి. దేశవ్యాప్తంగా లక్షలాది కేసులు ఈ విధానం ద్వారా సులభంగా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కేసులను ఉపసంహరించుకున్న వారికి న్యాయమూర్తులు, కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందనలు తెలిపారు. పలు కేసుల్లో బాధితులకు మంజూరైన నష్టపరిహార చెక్కులు, అటవీ జంతువుల దాడిలో నష్టపోయిన వారికి పరిహార చెక్కులు అందజేశారు. అనంతరం అతిథులను సన్మానించారు. అంతకుముందు జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులను అటవీ శాఖ వసతి గృహంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు పూల మొక్కలతో స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యుడు పంచాక్షరి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, ఎస్పీ జానకి షర్మిల, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో ఇకపై మహిళా ఆపరేటర్లు

- సింగరేణి మైనింగ్‌లో మహిళాసాధికారత దిశగా చర్యలు..
- ఉపరితల గనుల్లో ఆపరేటర్లుగా మహిళలకు అవకాశం
- సీఎండీ ఎన్.బలరామ్
- సంస్థలోని మహిళా జనరల్ అసిస్టెంట్లు, బదిలీ వర్కర్లకు అవకాశం
- ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

సింగరేణి సంస్థలో ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్‌గా లేదా బదిలీ వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళలకు సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పని చేయడానికి ఎంపిక కోసం దరఖాస్తుల్ని ఆహ్వానిస్తోంది. మైనింగ్ రంగంలో మహిళల సాధికారత, సమాన అవకాశాలు, మానవ వనరుల సమర్థ వినియోగంలో భాగంగా సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆలోచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. శనివారం సింగరేణి యాజమాన్యం అన్ని గనులకు, డిపార్ట్మెంట్లకు సర్క్యులర్ విడుదల చేసింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం ఇవ్వడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి. ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ లేదా బదిలీ వర్కర్ గా పనిచేస్తున్న 35 సంవత్సరాల లోపు వయసు ఉండి కనీసం ఏడవ తరగతి పాసైన మహిళా అభ్యర్థులు ఈ ఆపరేటర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చు అని యాజమాన్యం పేర్కొంది. దరఖాస్తు చేసుకునే మహిళలు శారీరక సామర్థ్యం కలిగి ఉండాలని కనీసం ద్విచక్ర లేదా నాలుగు చక్రాల వాహన డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ఆగస్టు 2024 కన్నా ముందు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని కూడా యాజమాన్యం పేర్కొంది. పై అర్హతలు గల మహిళా ఉద్యోగులు ఇవ్వబడిన నమూనాలో అప్లికేషన్లు పూర్తి చేసి సంబంధిత గని మేనేజర్ లేదా శాఖాధిపతికి లేదా జనరల్ మేనేజర్ కు అందజేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ తర్వాత జనరల్ మేనేజర్ సిపిపి నేతృత్వంలోని ఒక కమిటీ దరఖాస్తులను పరిశీలించి కనీస అర్హతలు గల అభ్యర్థులను ఎంపిక చేస్తారు. కమిటీ ఎంపిక చేసిన అభ్యర్థులు సిరిసిల్లలోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ హెవీ గూడ్స్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ విభాగంలో శిక్షణ పొందాల్సి ఉంటుంది. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఖాళీల లభ్యతను బట్టి నిర్వహించే ఎంపిక పరీక్షలో ఉత్తీర్ణులు అయిన వారిని ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరి-5 డిసిగ్నేషన్ తో సంబంధిత ఏరియాలకు పంపించడం జరుగుతుంది. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా యాజమాన్యం కోరుతోంది.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## మంచిర్యాల జిల్లాలో 29.6 మి.మీల వర్షం

**మంచిర్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

శుక్రవారం రాత్రి నుంచి శనివారం వరకు 29.6 మిల్లిమీటర్ల వర్షం కురిసింది. నెన్నెలలో 93.7, మందమర్రిలో 66.4, కాసిపేటలో 56, హాజీపూర్‌లో 45.8, బెల్లంపల్లి 44.1, చెన్నూర్31.6, వేమనపల్లి 28.4, కోటపల్లి 26, జన్నారం 22.9, దండేపల్లి 12.7, మంచిర్యాలలో 19.6,తాండూర్‌లో 17,నస్పూర్‌లో 13.8, భీమారంలో 13.9, కన్నెపెల్లిలో 12.5, లక్సెట్టిపేటలో 10.4, భీమినిలో 9.2, జైపూర్‌లో 8.7 మిల్లిమీటర్ల వర్ష పాతంనమోదైంది. సాధారణ వర్షపాతం 848.9 మి.మీ కురవాల్సి ఉండగా 865.3 మి.మీ నమోదైంది.

## విధుల్లో నిర్లక్ష్యం.. కలెక్టర్ కొరడా

- నార్నూర్ కేజీబీవీ ఎస్‌వోపై వేటు..
- ఉద్యోగం నుంచి తొలగింపు
- ఇద్దరు సిబ్బందికి పది రోజుల వేతనం కోత

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

విధుల్లో నిర్లక్ష్యం వహించిన నార్నూర్ కేజీబీవీ ఉద్యోగులపై కలెక్టర్ రాజర్షి షా కొరడా ఝుళిపించారు. ఇటీవల నార్నూర్ మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థులకు అందించిన భోజనంలో పురుగులు వచ్చాయి. దీంతో వారంతా ఆందోళనకు దిగారు. వెంటనే స్పందించిన కలెక్టర్ విచారణ కోసం ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్‌ను ఆదేశించారు. దీంతో ఆయన కేజీబీవీని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాల అపరిశుభ్రత, వంట సరుకులు నాసిరకంగా ఉండటం, స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వంటి విషయాలు వెలుగులోకి వచ్చాయి. నివేదికను ఆయన కలెక్టర్‌కు అందజేశారు. దాని ఆధారంగా కలెక్టర్ ఆదేశాల మేరకు కేజీబీవీ ఎస్‌వో హిమబిందును ఉద్యోగం నుంచి తొలగించారు. అలాగే అకౌంటెంట్‌గా పనిచేస్తున్న తిరుమల, హెడ్ కుక్ కళాబాయిలకు సంబంధించి పది రోజుల వేతనాన్ని కోత విధించారు. 2025, 2026 విద్యాసంవత్సరంలో వీరికి ఇచ్చే రెన్యూవల్ పాయింట్లలో 15 శాతం తగ్గించనున్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి, ఐటీ డీఏపీవో ఖుష్బుగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. కేజీబీవీలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్వోపీ)ను కచ్చితంగా అమలు చేయకపోతే ఉద్యోగుల రెన్యూవల్ నిలిపివేస్తామని హెచ్చరించారు.

## మెరుగైన వైద్యసేవలందించాలి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలోని రాంనగర్‌కు చెందిన ట్రైబల్ వెల్ఫేర్ ఈ తానాజీ కుమారునికి చెందిన ఏఆర్‌కే ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపదలో వైద్యం అందించే డాక్టర్ భగవంతుని స్వరూపమని, వైద్యం అందించడమే అత్యంత పవిత్రమైన సేవ అని, ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు.

